ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 3 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 325 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇక సులువుగా సెంటర్‌కు

–తొలిసారిగా ఇంటర్ హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్, టోల్‌ఫ్రీ నంబర్లు



# ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదు

## రాష్ట్రానికి మంచి చేయాలని మోదీకి ఉన్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతున్నారు : సీఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, మార్చి 2 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సైంధవ పాత్ర పోషిస్తున్నారని, నిత్యం అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు అహంకారం ఉంటే.. కిషన్‌రెడ్డికి కుళ్లు ఉందని అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పర్యటించిన ముఖ్యమంత్రి రూ.879.80 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన బహిరంగ సభలో మాట్లాడారు. రాష్ట్రానికి నిధులిచ్చి మంచి చేయాలని ప్రధాని మోదీ చూస్తున్నా.. కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. తాము కేంద్ర మంత్రుల వద్దకు, ప్రధాన మంత్రి వద్దకు పలుమార్లు వెళ్లి ఏదైనా సాధిస్తే.. కిషన్‌రెడ్డి తానే తెచ్చానంటూ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. వస్తే తన ఖాతాలోకి, రాకపోతే రేవంత్‌రెడ్డిఏమీ చేయడంలేదని ఆరోపించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు.



### పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే

# ఓర్వ లేకపోతున్నారు

## వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**వనపర్తి, మార్చి 2 (అక్షరం న్యూస్):** పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు.

### ప్రజా ప్రభుత్వంలోనే కళలకు

# అధిక ప్రోత్సాహం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ మార్చి 2 (అక్షరం న్యూస్):** కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు..హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,ఈ క్రమంలోనే నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని.. ఈ వార్డులను ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం



### ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల

# లెక్కింపు నేడే

## మొత్తం మూడు స్థానాలకు ఎన్నికలు.. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ పట్టభద్రుల నియోజకర్గం ఫలితం వెల్లడికి రెండు రోజులు పట్టే అవకాశం!

**కరీంనగర్/నల్లగొండ, మార్చి 2 (అక్షరం న్యూస్):** కరీంనగర్–మెదక్–ఆదిలాబాద్–నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు, నల్లగొండ–ఖమ్మం–వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు సోమవారం జరగనుంది. కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్‌లోని రెండు ఎమ్మెల్సీ స్థానాలకు



### ఘనంగా యాదాద్రి

# బ్రహ్మోత్సవాలు..

## అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం..



# 8,000 కోళ్లు మృతి

## సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలం



### ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ

# మాట్లాడలేదు

## మాజీ ఎంపీ వి.హనుమంతరావు



# ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదు

నేను కష్టపడి మామునూరు ఎయిర్‌పోర్టుకు అనుమతులు తెస్తే.. తానే తెచ్చానని కిషన్‌రెడ్డి చెప్పుకుంటున్నారు. అలా అయితే మూసీ ప్రక్షాళనకు, మెట్రో విస్తరణకు, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల పనులకు, పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి కేటాయింపులు, సమ్మక్క-సారక్క, సీతారామ సాగర్‌లకు నిధులు రాకుండా అడ్డుపడుతున్నది ఆయనేనని భావించాల్సి వస్తుంది" అని రేవంత్ అన్నారు. తాను కిషన్‌రెడ్డి ఒక సందర్భంలో కలిసి పనిచేశామని, ఆయన కంటే చిన్నవాడిని, జూనియర్‌ను అయిన తాను ఎదగడం ఓర్వలేక అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు.

ఆ ఇద్దరు చిల్లిగవ్వ కూడా తేలేదు..

తాను ఈ 14 నెలల కాలంలో 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చానని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ 12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేవలం కిషన్‌రెడ్డికి, బండి సంజయ్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. వీరిద్దరు కేంద్రం నుంచి చిల్లిగవ్వ తేలేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష కోసం కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాకుండా రెండుసార్లు కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని, ఆయన వస్తే సమీక్షకు రాలేదన్నారు. ఈటల రాజేందర్ వచ్చి మేడ్చల్ వరకు మెట్రోను విస్తరించాలని కోరారని తెలిపారు. కేంద్రం దగ్గర ఉన్న సీబీఐ, ఈడీతో ఎంతకాలం బెదిరిస్తారని ప్రశ్నించారు. చావు ఒక్కసారే వస్తుందని వ్యాఖ్యానించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ముందు కిషన్‌రెడ్డి సమీక్ష పెడితే తెలంగాణ ఎంపీలంతా వచ్చి ప్రతిపాదనలు ఇస్తారని, వాటి ప్రకారం నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కృష్ణానదిలో 811 టీఎంసీల నీటిలో ఏపీకి 512 టీఎంసీల కేటాయింపును సమర్థిస్తూ కేసీఆర్ పెట్టిన సంతకం తెలంగాణకు యమపాశమైందని అన్నారు. ఆనాడు పోతిరెడ్డిపాడు పొక్క పెంచుకోవడానికి తండ్రి వైఎస్‌ఆర్‌కు, స్వరాష్ట్రం ఏర్పడ్డాక రాయలసీమ లిఫ్టుకు పునాది వేసి కొడుకు జగన్‌కు కేసీఆర్ సాయం చేశారని ఆరోపించారు. పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. కాంగ్రెస్ హయాంలో 32 కిమీలు పూర్తయిన ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను వదిలేశారని మండిపడ్డారు. రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పి లిఫ్టుకు కర్త, కర్మ, క్రియగా మారారని ధ్వజమెత్తారు. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేక ఏడాది కాకముందే దిగిపోవాలంటున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు.

మనఃసాక్షితో చూడండి...

ప్రభుత్వం చేస్తున్న, చేసిన పనులను బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మనఃసాక్షితో చూడాలని సీఎం రేవంత్ అన్నారు. 25.50 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, కేసీఆర్ ఎగవేసిన రైతుబంధు సాయం రూ.7,627 కోట్లు ఇచ్చామని, కోతలు లేకుండా విద్యుత్తు అందిస్తున్నామని చెప్పారు. అలాగే 50 లక్షల మందికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని వివరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ సబ్‌ప్లాన్, బీసీ కార్పొరేషన్, ట్రైబల్ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్‌లను పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ కార్పొరేషన్ల కింద స్వయం ఉపాధి పథకాలకు రూ.6 వేల కోట్లు అందజేస్తామని చెప్పారు.

31లోపు రైతు భరోసా

కేటీఆర్, హరీశ్‌రావు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని, గడీని దాటి బయటకు రాలేని కేసీఆర్ వీరిద్దరితో మాట్లాడిస్తున్నారని భట్టివిక్రమార్క మండిపడ్డారు. రెండో విడత రైతు భరోసా మార్చి 31లోపు జమ చేస్తామని అన్నారు. కాగా, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పదేళ్లు నిర్లక్ష్యం చేసి.. అనుకోని ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

మహిళా శక్తి, రేవంతన్న భరోసా

వనపర్తి అర్బన్: ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి, రేవంతన్న భరోసా పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 50మంది ముస్లింమహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ.36.64 కోట్లతో 42 వేల 230 మందికి మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

చదువుకునే రోజుల్లో అద్దెకున్న ఇంటికి రేవంత్

వనపర్తి పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి తాను చదువుకునే రోజుల్లో అద్దెకు ఉన్న ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబం ఎంతో ఆప్యాయంగా హారతులిచ్చి రేవంత్‌ను ఆహ్వానించింది. ఈ సందర్భంగా అప్పట్లో ఆ కుటుంబ సభ్యులతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ గుర్తు చేసుకున్నారు. వారు చేసిపెట్టిన పూరీలు తింటూ వారితో సరదాగా గడిపారు. వారితో ఫొటోలు దిగారు. 'ఇది రక్త సంబంధం కాదు.. అంతకంటే ఎక్కువైన అనుబంధం. వనపర్తిలో విద్యాభ్యాసం చేస్తూ ఆనాడు అక్క ఇంట్లో ఆత్మీయతను ఆస్వాదిస్తూ పెరిగా. ఆ జ్ఞాపకాలను మోసుకుని ముఖ్యమంత్రిగా అక్క ఇంటికి వెళ్లా' అంటూ తన 'ఎక్స్' ఖాతాలో సీఎం రేవంత్ పోస్టు చేశారు. మరోవైపు వనపర్తిలో తనతో కలిసి చదువుకున్న స్నేహితులతోనూ రేవంత్ కొద్దిసేపు గడిపారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు.

# పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు

22 వేల కోట్ల రుణమాఫీ.. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

కేసీఆర్ హయాంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం! స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు.

మహిళలపై పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు.. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు.

పదేళ్ల పాటు ఫామ్ హౌస్ లో పడుకుని.. కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్‌లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్‌ను ఎందుకు పూర్తి చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్‌ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించుకుంటు కేసీఆర్ చూడలేదా? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు సీఎం రేవంత్.

పాలమూరు రుణం తీర్చుకుంటా.. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరును పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా? అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆర్ చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు.

కిషన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు! మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 12 ఏళ్ల మోదీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని సీఎం అన్నారు. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు, హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు? ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు? కిషన్ రెడ్డి దుర్భుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు అని సీఎం రేవంత్ విమర్శించారు.

అందరం కలిసి కేంద్రాన్ని అడుగుదాం.. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని సీఎం రేవంత్ కోరారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారు, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లారు, సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది, మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు? కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని సీఎం విమర్శించారు. తన మిత్రుడు కేసీఆర్‌కు అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడని అన్నారు.

## ఇక సులువుగా సెంటర్‌కు

**-పరీక్ష కేంద్రం అడ్రస్, దూరం, ఇతర వివరాలు నిక్షిప్తం**
**-విద్యార్థులకు తప్పనున్న ఇబ్బందులు**
**-ఈనెల 5 నుంచి ఇంటర్ పరీక్షలు**

జగిత్యాల, మార్చి 2 : ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకాకుండా బోర్డు పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. పరీక్ష కేంద్రం అడ్రస్ తెలియకపోయినా ఇబ్బంది పడకుండా పలు చర్యలు చేపట్టింది. సందేహాలు తీర్చేందుకు ఇంటర్ బోర్డు క్యూఆర్ కోడ్‌తో కూడిన హాల్‌టికెట్లు జారీ చేస్తోంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే పరీక్ష కేంద్రం అడ్రస్, విద్యార్థి ఉన్న ప్రాంతం నుంచి సెంటర్ ఎంత దూరం ఉంది.. ఎన్ని నిమిషాల్లో చేరుకోగలరో తెలిసిపోయేలా ఏర్పాటు చేస్తోంది.

ఫపలు సంస్కరణలకు శ్రీకారం

విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు ఈ విద్యా సంవత్సరం తొలిసారిగా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గత నెల 22వ తేదీ వరకు జరిగిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను మొదటిసారిగా సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించింది. తాజాగా ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల కోసం నూతన విధానం అమలు చేస్తోంది. హాల్‌టికెన్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థుల సెల్‌నంబర్లకు మెసేజ్‌లు పంపింది. పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్, పరీక్షలకు సంబంధించిన సమస్యలు, సందేహాలు నివృత్తి చేసుకునేందుకు హాల్‌టికెట్‌పై టోల్ ఫ్రీ, కంట్రోల్ రూమ్ నంబర్లు ఏర్పాటు చేశారు. నూతన విధానం వల్ల విద్యార్థులకు పరీక్ష కేంద్రాల అడ్రస్, హాల్‌టికెట్ విషయంలో ఇబ్బందులు తలెత్తవు.

ఫక్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే అడ్రస్

హాల్ టికెట్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే రూట్‌మ్యాప్ ఆధారంగా సులువుగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవచ్చు. అదేవిధంగా గత కొన్నేళ్లుగా హాల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఇంటర్ బోర్డు కల్పించింది. కానీ డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై సరియ్నైన అవగాహన లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనుంచి ఆ సమస్య లేకుండా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ అయ్యే తేదీ, హాల్‌టికెట్ నంబర్లు విద్యార్థుల సెల్‌ఫోన్‌కు మెసేజ్ రూపంలో వస్తున్నాయి. దీంతో విద్యార్థులు సులువుగా హాల్‌టికెట్ పొందే అవకాశం ఏర్పడింది. నూతన విధానం ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వర్తించనుంది.

## 8,000 కోళ్లు మృతి

పుల్‌కల్, కొల్చారం, మార్చి 2 : సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్‌లోని ఓ కోళ్ల ఫామ్‌లో శుక్ర, శనివారాల్లో కలిపి వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్‌ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయనే చర్చ జరుగుతోంది. తన ఫౌల్ట్రీ ఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించడంతో బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు చెందిన జదావత్ ప్రవీణ్‌కు పశువైద్యాధికారులను సంప్రదించాడు.

ఆ పౌల్ట్రీఫ్రాంను ఆదివారం సందర్శించిన వైద్యాధికారి.. మృతి చెందిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. అయితే, కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. కాగా, ఫిబ్రవరి 23న చౌటకూర్ మండలం తాడ్దానిపల్లి శివారులోని ఓ పౌల్ట్రీఫ్రాంలో 900 కోళ్లు వైరస్ బారినపడి మరణించడం గమనార్హం. ఇక, మెదక్ జిల్లా జలాల్పూర్‌లో సతీష్‌గౌడ్‌కు చెందిన ఫామ్‌లో రెండ్రోజుల వ్యవధిలో వెయ్యి కోళ్లు మరణించగా పశువైద్యాధికారులు సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించనున్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే కళలకు అధిక ప్రోత్సాహం

చేశారు.నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లుగానే ఆధ్యాత్మికంగా కూడా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు ఈ భక్త రామదాసు జయంతి ఉత్సవాల కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు 600 మందికి పైగా సంగీత కళాకారులు పాల్గొన్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభంకానుంది. పట్టభద్రుల నియోజకవర్గంలో 2,50,328 మంది, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,968 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేసేందుకు 800 మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రాధాన్యక్రమంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి రెండు, మూడు రోజులు పట్టే అవకాశముంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా సర్దార్ రవీందర్‌సింగ్ సహా 56 మంది పోటీ చేశారు. తొలి ప్రాధాన్య ఓటుతో అభ్యర్థి విజయం సాధించాలంటే పోలై, చెల్లిన ఓట్లలో 50శాతానికంటే ఒక ఓటు అధికంగా రావాల్సి ఉంటుంది. పోలింగ్ ఏకపక్షంగా జరగకపోవడంతో తొలి ప్రాధాన్య ఓటుతో అభ్యర్థులెవరూ గెలిచే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇక, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 15 మంది అభ్యర్థులు పోటీపడుతుండటం, 24,968 ఓట్లు లెక్కించాల్సి ఉండడంతో సోమవారం అర్ధరాత్రి వరకు ఈ ఫలితం వెలువడుతుందని భావిస్తున్నారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి ఆర్జాలబావి వద్ద స్టేట్‌వేర్ హౌసింగ్ గోదాముల్లో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలో 19 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడలేదు

**హైదరాబాద్ మార్చి 2 (అక్షరం న్యూస్):**

తన నివాసంలో బీసీ నేతలతో జరిగిన సమావేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడలేదని తేల్చి చెప్పారు. అలాగే బీసీ కులగణన కు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కూడా సహకరిస్తామని తెలిపారని, త్వరలోనే సీఎం అపాయింట్మెంట్ కోరుతున్నామని ఆయన తెలిపారు.

సీఎం అపాయింట్మెంట్ ఇస్తే.. ఆయనతో మాట్లాడి.. మున్నూరుకాపు సభ ఎప్పుడు ఎక్కడ పెడతామో చెబుతానని వీహెచ్ అన్నారు.పార్టీలో ఒకరిద్దరు నేతలు నాపై కోపంగా ఉండొచ్చు.. కానీ తాను పార్టీకి చెడు చేయనని ఈ సందర్భంగా వీ హనుమంతరావు తేల్చి చెప్పారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు మున్నూరు కాపు నేతల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో కాంగ్రెస్ కి వ్యతిరేకంగా వీ.హెచ్. మాట్లాడారని కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వి హెచ్ వివరణ ఇచ్చారు.

## ఘనంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు..

యాదాద్రి: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు రెండో రోజు ఆదివారం కొనసాగుతున్నాయి. ఉదయం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈరోజు సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం, హోవనము తదితర పూజలు అర్చకులు నిర్వహించనున్నారు. ఆదివారం సెలవు దినం, మరోవైపు బ్రహ్మోత్సవాలు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. క్యూ లైన్లలో నిలుచుని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటున్నారు.

కాగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రధానాలయానికి స్వర్ణ విమాన గోపురం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు మరింత శోభను సంతరించుకోనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వస్తివాచనం, అంకురారోపణం కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం నుంచి 6వ తేదీ వరకు వరుసగా ధ్వజారోహణం, దేవతాహ్వానం, వేదపారాయణ, హవన, అలంకార సేవలు జరుగుతాయి. 7వ తేదీన ఎదుర్కోలు, 8న లక్ష్మీనరసింహస్వామి తిరు కల్యాణోత్సవం, 9న దివ్య విమాన రథోత్సవం, 10న శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం, 11న శతఘటాభిషేకం, శృంగారడోలోత్సవం, ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు ఉంటాయి.

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రధానాలయాన్ని, ఆలయ మండపాలను, ముఖద్వారాలను, గోపురాన్ని విద్యుద్దీపాలు, వివిధ రకాల పూలమాలలు, అరటి, మామిడి తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ నెల 8న తిరుకల్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వామివారిని దర్శించుకొని.. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని, బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కొండపైకి వాహనాలను ఉచితంగా అనుమతించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఆలయ ఈవో ఏపూరి భాస్కరరావు వెల్లడించారు.



# గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరం

వైరా ఏసిపి రెహమాన్
గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షల పేరుతో పరీక్షలు నిర్వహించి,
నగదు సొమ్ము చేసుకుంటున్న ...
ముఠాను అదుపులోకి తీసుకున్నచింతకాని పోలీసులు ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2/ తల్లాడ (అక్షరంన్యూస్)

గర్భిణీ స్త్రీలకు కారులోనే లింగ నిర్ధరణ పరీక్షలు, క్లినిక్‌లో అబార్షన్లు దొరికిపోయిన నకిలీ వైద్యుల ముఠా గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ప్రజలను మాయమాటలతో బురిడీ కొట్టించి లింగ నిర్ధరణ పరీక్షలు చేస్తూ నగదు సొమ్ము చేసుకుంటున్న నకిలీ వైద్యుల ముఠాను పోలీసులు పట్టుకున్నారు ఎక్కడకి కావాలంటే అక్కడికి వచ్చి గర్భిణికి టెస్ట్ చేసి పుట్టబోయే బిడ్డ ఆడ లేదా మగా అనేది నిర్ధరిస్తారు ఇందుకోసం కారులోనే స్కానింగ్ మెషీన్ ఏర్పాటుచేసి ఊరూరా తిరుగున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన చింతకాని మండలంలో వెలుగులోకి వచ్చింది.

ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో
గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షల పేరుతో పరీక్షలు నిర్వహించి, నగదు సొమ్ము చేసుకుంటున్న ముఠాను చింతకాని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధరణ పరీక్షలను ప్రభుత్వాలు నిషేధించి. ఆ మేరకు పరీక్షలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ.కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నా అక్కడక్కడా చట్టవిరుద్ధంగా ఇలాంటివి జరుగుతున్న ఉదంతాలు బయటపడుతున్నాయి. తాజాగా ఖమ్మం నగరం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు స్కానింగ్ చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. చింతకాని మండలంలోని ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఈ ముఠాను అదుపులోకి తీసుకున్నారు.ఓ ఇద్దరు ఆర్‌ఎంపీలు, ఒక మహిళ ముఠాగా ఏర్పడి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఖమ్మం నగర శివారు బల్లేపల్లికి చెందిన ఆర్‌ఎంపీ.చారి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురానికి చెందిన కాత్యాయని గతంలో నగరంలోని ఓ ప్రైవేట్ ల్యాబ్‌లో పనిచేసేవారు.కొన్నాళ్ల కిందట ఆ ల్యాబ్ యజమాని చనిపోవడంతో దాన్ని మూసివేశారు.

ఆ తర్వాత ఈ ఇద్దరు చింతకాని మండలం కొరుమూరుకి చెందిన ఆర్‌ఎంపీ మనోజ్‌తో కలిసి ఈ మొబైల్ వాహనం ద్వారా లింగ నిర్ధరణ పరీక్షలు చేయడం మొదలుపెట్టారు.ఈ మేరకు అల్ట్రాసౌండ్ స్కాన్ యంత్రం, ఇతర సామగ్రితో పాటు ఓ కారుని కొనుగోలు చేసి.కారులో ఆ మెషీన్‌ను పట్టుకుని ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్లి పరీక్షలు చేసేవారని పోలీసులు చెప్పారు. చారి, మనోజ్ ఇద్దరు ఆర్‌ఎంపీ డాక్టర్లు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో వీరికి పరిచయాలున్నాయి.

ఆ క్రమంలో గర్భిణులకు, ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు లింగ నిర్ధరణ పరీక్షలు చేస్తామని చెపుతుండే వారు. గర్భిణులు ఎక్కడికీ రానవసరం లేదనీ, వారి ఇంటికే వచ్చి పరీక్షలు చేస్తామని, ఇంటి వద్ద కూడా ఇబ్బంది అనుకుంటే కారులో ఊరు చివరికో, ఎవరూ లేని ప్రదేశానికి తీసుకువెళ్లి కారులోనే పరీక్షలు చేసేవారు.

ఇలా ఖమ్మం రూరల్‌తో పాటు ఇల్లెందు, మహబూబాబాద్, డోర్నకల్ తదితర ప్రాంతాల్లోని గ్రామాలకు కూడా వెళ్లి గర్భిణులకు లింగ నిర్ధరణ పరీక్షలు చేసేవారు.ఇందుకోసం ఒక్కొక్కరి నుంచి కనీసంగా రూ. 10 వేల నుంచి కూ.15 వేల వరకు వసూలు చేసేవారఅని చింతకాని ఎస్ఐ
షేక్ నాగుల్ మీరా తెలిపారు. ఈ ముగ్గురి వ్యవహారంపై చింతకాని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మొహమ్మద్‌కి అనుమానం వచ్చి ఎస్ఐ షేక్ నాగుల్ మీరా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాగూల్ మీరా వారి కదలికలపై నిఘా పెట్టారు. నలుగురు మహిళలని టెస్ట్ చేసేందుకు కొరుమూరులోని మనోజ్ ఇంటికి తీసుకువచ్చిన క్రమంలో ఆర్‌ఎంపీ మనోజ్, కాత్యాయనీలను పోలీసులు అదుపులోకితీసుకున్నారు.
ప్రధాన నిందితుడు చారి పరారయ్యారని,
అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తే గానీ వీళ్లు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు.
వీరి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా.. అనే వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. చిన్నపాటి స్కానింగ్ మెషీన్‌ను కారులో కంప్యూటర్‌కి అటాచ్ చేశారు. గర్భిణి స్కాన్ పూర్తి కాగానే డెస్క్‌టాప్ మానిటర్‌లో వచ్చే పిక్చర్ చూపిస్తారు.ఆ పిక్చర్‌లో కనిపించే జెండర్
(ఆడ లేదా మగ బిడ్డ) అనేది వారికి తెలియజేస్తారు. పోలీసులు వెళ్లేటప్పటికే ఇద్దరు మహిళలకు టెస్ట్ చేశారు. మొత్తం ఈ ముగ్గురే చేస్తారు.మనోజ్ కారు డ్రైవ్ చేస్తారు. కాత్యాయని టెస్ట్ చేస్తుంది. ఏ ఊళ్లో గర్భిణులున్నారు. ఎవరెవరికి పుట్టబోయే బిడ్డ జెండర్ తెలుసుకోవాలని ఉంది వాళ్లు కనీసంగా పదివేలైనా ఇవ్వగలరా.అనే వివరాలను
ఆర్‌ఎంపీ చారి తెలుసుకుని ముందుగానే డబ్బులు తీసుకుంటారని స్థానికులు తెలిపారు.
ఈ ముగ్గురిలో అతనిదే ప్రధాన పాత్ర.అని చింతకాని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మొహమ్మద్ తెలిపారు. తాము వెంటనే పోలీసుల దృష్టికి తీసుకువెల్లామని తెలిపారు .పోలీసులు విచారిస్తే గానీ దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనేది తెలుస్తుందని చెప్పారు. వైరా ఏసిపి రహమాన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. లింగ నిర్ధారణ
చేసిన వారికే కాక, పరీక్షలు చేయించుకున్న వారు, అందుకు ప్రోత్సహించిన వారికి కూడా శిక్షలు పడతాయని, గర్భిణులు దీనిపై అవగాహన
కలిగి ఉండాలని కోరారు లింగనిర్ధారణ చేస్తూ అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మార్చి మూడో తారీఖున కలెక్టరేట్ వద్ద జరిగే మిర్చి రైతులు ధర్నాను జయప్రదం చేయండి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం కేశవపురం గ్రామం లో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండలకమిటీ ఆధ్వర్యంలో మిర్చి కల్లాలు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఎర్రనల్లి తామర పురుగుల ఉధృతి కారణంగా మిర్చి రైతులు అనేక నష్టాలకు గురవుతున్నారని ఒక్కొక్క ఎకరానికి రెండు లక్షల 50 వేల రూపాయల పైగా ఖర్చు చేసిన దిగుబడి పది నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని కౌలు రైతులకు మరో 25 వేల రూపాయలు కౌలు ఉంటుందని మార్కెట్లో కింటా మిర్చి ధర 12
నుంచి 13 వేల రూపాయల మాత్రమే ఉందని దీనివల్ల ప్రతి ఎకరాకు లక్ష రూపాయలకు పైబడి రైతులకు నష్టం వస్తుందని అన్నారు తీవ్ర
నష్టాలకు గురైన రైతులు అప్పులు తీర్చలేక తమ కుటుంబాలను సాధలేక దిక్కుతోచని రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అనేకమంది కూలీలకు ఉపాధి కల్పించిన రైతులకు ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలని రైతులను కాపాడాలని అన్నారు. రైతులందరూ అధైర్య పడకుండా పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకోవచ్చని ఈనెల మూడో తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే మిర్చి రైతుల ధర్నాకు వచ్చే రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
కేంద్ర ప్రభుత్వం మిర్చికి గిట్టుబాటు ధర 25 వేల రూపాయలు కు మార్క్ఫెడ్ నాఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రామారావు దేవ బత్తిని రాజారావు నారికొండ శ్రీనివాసరావు పాటిబండ్ల సత్యనారాయణ వడ్లమూడి వెంకటేశ్వరరావు మన్నేపల్లి శ్రీకాంత్ చావా సతీష్ మన్నేపల్లి అర్జున్ రావు



అడపాల శ్రీనివాసరావు నారికొండ నరసింహారావు పాటి బండ్ల కృష్ణారావు కంభంపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ: స్థానిక తల్లాడ పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ఆధ్వర్యంలో జక్కిడి శ్రీ శివ చరణ్ రెడ్డి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంయూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముఖ్యపాత్ర పోషిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం యూత్ నాయకులకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరగా నెరవేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో శివచరణ్ రెడ్డి ఉన్నతమైన పదవులు స్వీకరించి తెలంగాణ రాష్ట్రానికి
ఎన్నో పేరు ప్రఖ్యాతులు సాధించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ ని మండల యూత్ ఉపాధ్యక్షులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులను కటికి కిరణ్



కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు గోవింద్ శ్రీను రాయల రాము,యూత్ జనరల్ సెక్రెటరీ దుగ్గిదేవర
రవీంద్ర మండల కాంగ్రెస్ నాయకులు , యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మసీ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి తల్లాడ పర్యటన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2/ తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మసీ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి తల్లాడ పర్యటన భాగంగా కొత్తగూడెం రూట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సందర్శించి తల్లాడ మండల రాజకీయ పరిణామాలను గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, అంజయ్య భూక్య, బ్రహ్మారెడ్డి, పాపారావు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక మార్కండేయ కాలనీలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2001-02వ సంవత్సరంలో పదవ తరగతి చదివి, ఉద్యోగం, కుటుంబరీత్యా రాష్ట్రంలో ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ కుటుంబ సభ్యులతో.. తాము చదివిన పాఠశాల ఆవరణలో తిరిగి కలుసుకున్నారు. బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆడి పాడారు. పూర్వ ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు సుగుణా దేవి-సీతారామాచార్య, ఉపాధ్యాయులు మేజిక్ రాజా, దామోదర శర్మ, వేణు, రాజిరెడ్డి, ప్రేమ్ సాగర్, రవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మానసా నాని..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

కృష్ణాజిల్లా రెడ్డిగూడెం మండలం,రుద్రవరం గ్రామానికి చెందిన భూపాల్,అన్విత దంపతుల కుమారుల అన్నప్రాసన కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమాలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మానసా నాని , మట్ట ప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ..ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 /తల్లాడ (అక్షరంన్యూస్)

ఖమ్మం బి టి ఎస్ ట్రైన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఓపెనింగ్ కి విచ్చేసిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను మర్యాదపూర్వకంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని యువతకు పలు సమస్యలపై వెంకట్ అన్న తో చర్చించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ అన్న త్వరలోనే పనులు నెరవేరుస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



# మార్చి 9న ఖమ్మం లో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9వర్ధంతి సభనుజయప్రదం చేయండి..



## సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిద్ధాంతకర్త కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్లను ఖమ్మం నగరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. గోదావరి లోయ పరిహాక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు గిరిజనేతర పేద ప్రజలకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందని వారన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు, రహదారి, విద్య, వైద్యం అభివృద్ధి చెందాలని అనేక ప్రజా పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న చూపిన మార్గదర్శకం పార్టీకి అమోఘంగా ఉందని వారన్నారు. కామ్రేడ్ రవన్న భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా ఇండియా ఉందని ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా, నిబంధవాలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన గొప్ప నాయకుడని వారు కొని ఆడారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను చేయాలని వారు ఆశించారని, దాని ద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని నమ్మిన సిద్ధాంతకర్త అని అన్నారు. కామ్రేడ్ రవన్న తొమ్మిదవ వర్ధంతి వర్ధంతి సభను ఖమ్మం పట్టణంలో మార్చ్ 9 తారీఖున నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు శోభ, డివిజన్ నాయకులు కే శ్రీనివాస్, వి వెంకటేష్, టూటౌన్ కార్యదర్శి సత్తార్ మియా, నాయకులు లక్ష్మి, జాస్మిన్, శారద, లింగయ్య, జై గురువయ్య, తదితరులు పాల్గొన్నారు,

# హాల్ టికెట్స్ నిలిపివేసే కళాశాలల గుర్తింపులను రద్దు చేయాలి..

**ఫీజులు పేరుతో విద్యార్థులను వేధిస్తే పోరాటాలు తప్పవు..**

**సెల్ఫ్ సెంటర్ల పట్ల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. ఏఐఎస్ఎఫ్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

హాల్ టికెట్స్ పంపిణీలో కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలు ఇబ్బందులకు గురి చేస్తే సహించం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక ఖమ్మం. గిరీ ప్రసాద్ భవన్ లోఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ఫీజులు చెల్లించడం లేదనే నెపంతో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి అన్నారు. అనుమతి లేకుండా వేరువేరు రికగ్నేషన్ల పేర్లతో విద్యార్థులను కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో బురిడీ కొట్టిస్తు పీఆర్వోలు తో మా కళాశాలలో చేరాలని తమ మాయమాటలతోనే చేర్పించుకొని తీరా ఫీజులు చెల్లించడం లేదని సాకుతో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకపోవడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఆయా కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలో హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులు ఇబ్బందులు గురిచేస్తున్న కళాశాలలను గుర్తించి ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తక్షణమే ఆయా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

ఈనెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు




చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంనిదే అన్నారు.

ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద %ూచీవీ% లును మరియు పరీక్ష హాల్ ,వద్ద మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు మరుగుదొడ్లు మూత్రశాలలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగుల్ వంశి ప్రతాప్ రాజు రాకేష్ గోపి హరికృష్ణ సాయి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు..

# కోర్సు తెలియని నర్సులు

**సూది వేయలేరు.. కట్టు కట్టలేరు.. మిథ్యగా ప్రైవేటు నర్సింగ్ విద్య**

**అధ్యాపకులుండరు, వసతులూ కరువే**

**పరీక్షలు, ప్రాక్టికల్స్ తూతూ మంత్రం**

**ప్రైవేటు నర్సింగ్ కాలేజీల ఇష్టారాజ్యం**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసమే కొన్ని సంస్థలు**

హైదరాబాద్, మార్చి 2: అది ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఓ నర్సింగ్ కాలేజీ. ఆ కళాశాలలో విద్యార్థులు కేవలం అడ్మిషన్ల సమయంలోనే కనిపిస్తారు. మళ్లీ పరీక్షల నాటికి వచ్చి కాలేజీలో వాలిపోతారు. ఇలా పరీక్ష రాసి.. అలా వెళ్లిపోతారు. ఆ కాలేజీలో ఉన్న విద్యార్థులకు అర్హత లేని వారితోనే చదువులు చెప్పిస్తున్నారు. హైదరాబాద్‌లోని మెహదీపట్నం పరిసర ప్రాంతంలో ఉండే ఓ నర్సింగ్ కాలేజీ తీరు మరీ దారుణం. అక్కడి పరిస్థితులు, వసూలు చేస్తున్న ఫీజులపై నర్సింగ్ విద్యార్థులంతా వెళ్లి గతేడాది డీఎంఈ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాల ప్రాంగణ భవనంలో రెండు కాలేజీలు నడుస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం అక్కడ ఒకటే కాలేజీ ఉండాలి. మరో కాలేజీ ఆర్మూర్‌లో ఉండాలి. వైద్య ఆరోగ్యశాఖ వివరాల్లో రెండు కాలేజీలు వేర్వేరుగా ఉన్నట్లు చిరునామాలున్నాయి. రాష్ట్రంలో ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో విద్య.. మిథ్యగా మారింది. అక్కడ చదివితే కనీసం సూది వేయలేరు. బీపీ చూడలేరు. కట్టు కట్టలేరు. కాలేజీలో అధ్యాపకులుండరు. ఉన్నవాళ్లకు అర్హత ఉండదు. మౌలిక సదుపాయాలుండవు. ఈ కళాశాలలపై పర్యవేక్షణ ఉండదు. మరోవైపు రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ తనిఖీల పేరుతో కాసులు వేటలో మునిగిపోయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి ఎంఎస్సీ నర్సింగ్ కాలేజీలు 21, నర్సింగ్ కాలేజీలు 87, నర్సింగ్ స్కూళ్లు 161, ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్లు 112 ఉన్నాయి. అన్ని రకాల కాలేజీలు కలిపి మొత్తం 391 ఉన్నాయి. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న కాలేజీలు మినహా మిగిలిన వాటిలో మెజారిటీ కళాశాలల్లో నాణ్యమైన విద్య లేదు. నర్సింగ్ విద్యలో ఎమ్మెస్సీ, బీఎస్సీ, ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫరీ(ఏఎన్ఎమ్), జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎమ్) కోర్సులుంటాయి. బీఎస్సీ నర్సింగ్ నాలుగేళ్ల కోర్సు. ఏఎన్ఎమ్ రెండేళ్లు, జీఎన్ఎమ్ మూడేళ్ల కోర్సులు. ఏఎన్ఎమ్ కోర్సులో చేరాలంటే పదో తరగతి పాస్ అవ్వాలి. జీఎన్ఎమ్‌కు ఇంటర్.. బీఎస్సీ నర్సింగ్‌కు నీట్ లేదా ఎంసెట్‌లో అర్హత సాధించాలి. మెజారిటీ నర్సింగ్ కాలేజీల్లో ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్(ఐఎన్సీ) నిబంధనల మేరకు అధ్యాపకులు ఉండటం లేదు. ఐఎన్సీ మార్గదర్శకాల మేరకు ఏఎన్ఎమ్, జీఎన్ఎమ్ కాలేజీలకు అనుబంధ ఆస్పత్రులుండాలి. చాలా కాలేజీలకు అనుబంధ ఆస్పత్రులే లేవు. జీఎన్ఎమ్ కోర్సులకు 9-12 మంది ఫ్యాకల్టీ ఉండాలి. వారంతా బీఎస్సీ, ఎమ్మెస్సీ చేసినవారై ఉండాలి. ఇక బీఎస్సీ నర్సింగ్ కోర్సులకైతే ఎమ్మెస్సీ నర్సింగ్ చేసిన వారు అధ్యాపకులుగా ఉండాలి. కనీసం 12-15 మంది అవసరం. అలాగే 5-8 ఏళ్ల అనుభవం ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. ఐఎన్సీ మార్గదర్శకాల ప్రకారం ప్రైవేటు నర్సింగ్ కాలేజీలు, నర్సింగ్ స్కూళ్లలో అధ్యాపకులుండటం లేదు. కొన్ని కాలేజీలైతే ఇద్దరు ముగ్గురితోనే నెట్టుకొస్తున్నాయి. ఇక మెజారిటీ బీఎస్సీ నర్సింగ్ కాలేజీల్లో ఎమ్మెస్సీ చేసిన ఫ్యాకల్టీ ఒకరిని పెట్టి.. బీఎస్సీ నర్సింగ్ చదివిన వాళ్లతో క్లాసులు చెప్పిస్తున్నారు.

పూర్తికాని సిలబస్.. పరీక్షలు తూతూమంత్రం

నర్సింగ్ విద్యలో 12 సబ్జెక్టులుంటే ప్రతీ ఆరు నెలలకు ఒక సెమిస్టర్ చొప్పున పరీక్షలు నిర్వహించాలి. కనీసం సిలబస్ కూడా పూర్తిచేయడం లేదని, విద్యార్థులు వాపోతున్నారు. కొంతమంది అడ్మిషన్ల సమయంలోనే కాలేజీలకు వస్తారని.. మళ్లీ పరీక్షల సమయంలోనే కనిపిస్తారని చెబుతున్నారు. యాజమాన్యాలతో మాట్లాడుకుని హాజరు శాతాన్ని మేనేజ్ చేస్తున్నారని అంటున్నారు. కాగా, ప్రాక్టికల్స్‌లో అందర్నీ పాస్ చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో ఇన్విజిలేటర్లకు పైసలిచ్చి తమ విద్యార్థులు చూసిరాసి పాసయ్యేలా ప్రైవేటు కాలేజీలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

విద్యార్థుల శ్రమ దోపిడీ

ప్రైవేటు నర్సింగ్ కాలేజీలు ప్రాక్టికల్స్ కోసం విద్యార్థులను సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పంపాలి. అవి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులై ఉండాలి. అయితే కొన్ని కాలేజీలు ప్రైవేటు ఆస్పత్రులకు విద్యార్థులను పంపుతున్నాయి. ఆ ఆస్పత్రులతో యాజమాన్యాలు ముం దుగానే మాట్లాడుకుంటాయి. ఒక్కో విద్యార్థికి నెలకు సగటున రూ.10-12 వేల వరకు ప్రైవేటు ఆస్పత్రులు వేతనాల రూపంలో ఇస్తాయి. అయి తే ఆ మొత్తాన్ని ప్రైవేటు కాలేజీలు విద్యార్థులకు ఇవ్వకుండా దోచుకుంటున్నాయి. అలాగే సాల్కర్‌షిపలు వచ్చాక విద్యార్థులకే ఇస్తామంటూ అడ్మిషన్ల సమయంలోనే మొత్తం ఫీజులు బలవంతంగా వసూలు చేస్తున్నాయి. కొన్ని కాలేజీలైతే కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసమే నడుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి ..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ మరియు కోదాడ శాఖ లను అభినందించారు. ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య , సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

## ఐఈడీని నిర్వీర్యం చేసిన 212వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ బలగాలు



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 02 (అక్షరంన్యూస్)

కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని తీవ్ర నక్సల్ ప్రభావిత గ్రామమైన దుబ్బామార్క నుంచి దక్షిణ దిశలో ఉన్న రాయగుట్ట కొండ సమీపంలో రోడ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా శనివారం 4 నుండి 5 కిలోగ్రాముల బరువున్న ఒక ఐఈడీ (ఇంప్రోవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్) ద్వారా గుర్తించారు. 212 సీఆర్పీఎఫ్ క్యాంప్ కమాండర్ బాలాజీ, సహాయక కమాండెంట్, అన్ని భద్రతా చర్యలను పాటిస్తూ, ఐఈడీని అదే ప్రదేశంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సునీల్ ఖీంచీ, ఉప కమాండెంట్, మనోజ్ కుమార్, సహాయక కమాండెంట్, ఇతర సిబ్బంది హాజరయ్యారు.దాదాపు 6 నెలల క్రితం, 12 ఆగస్టు 2024న, ఇదే ప్రాంతంలో, దుబ్బామార్కా గ్రామానికి చెందిన మహిళ అయిన కవాసి సుక్కీ, నక్సలైట్‌లు అమర్చిన ఐఈడీ పేలుడులో ప్రాణాలు కోల్పోయింది. ఈ మొత్తం ఆపరేషన్‌కు 212వ బెటాలియన్ కమాండెంట్ (ఏఓఎల్) గజేంద్ర బహదూర్ సింగ్, ద్వితీయ కమాన్ అధికారి పర్యవేక్షణ చేశారు. అలాగే, ఛత్తీస్‌గఢ్ సెక్టర్ మరియు కుంటా ఆపరేషనల్ రేంజ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఐఈడీని నిర్వీర్యం చేశారు. మొత్తం ఆపరేషన్‌ను 212వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ద్వితీయ కమాన్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వం వహించారు.

## చిన్నారి కృతిక చికిత్సకోసం రూ.20వేల ఆర్థిక సాయం

**హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 02 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం పట్టణంలోని రామవరం ఏరియా హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాలుగేళ్ళ చిన్నారి పాసికృతిక చికిత్స నిమిత్తం రూ.20వేల నగదును ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా చిన్నారి తండ్రి, ఆటో డ్రైవర్ కళ్యాణ్ పసికి అందింపచేశారు. ఈ సందర్భంగా ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. పూర్తిస్థాయి చికిత్సకోసం దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వం స్పందించి చిన్నారి చికిత్సకోసం, మెరుగైన వైద్యంకోసం సహకరించాలని కోరారు. చిన్నారి పాసి కృతిక త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు దాసు, సుధాకర్, లడ్డు, రాజేష్, సురేష్, దిలీప్ సంపత్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల మోత.. రివార్డుల బాట..

**ఏడాదిలో రూ. 11 కోట్ల మేర గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**

**ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్న క్యాష్ రివార్డులు, ప్రశంసాపత్రాలు**

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 02 (అక్షరంన్యూస్)

అవకాశాలు అందరికీ రావు, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవడమే ఖమ్మం, కొత్తగూడెం ఎక్సైజ్ యంత్రాంగం పనితీరుకు అద్దం పట్టినట్లుగా ఉంది. తెలంగాణలో మొత్తం ఎక్సైజ్ శాఖలు 2024 సంవత్సరంలో 6000 కేజీల గంజాయిని పట్టుకుంటే ఒక ఖమ్మం జిల్లాలో 2225 కేజీల గంజాయిని పట్టు పట్టుకుని తమ సత్తా చాటారు. ఖమ్మం జిల్లాలో 2225 కేజీల గంజాయిని పట్టుకోవడంలో టాప్ గా నిలిచారు. గంజాయితోపాటు 16,435 కేజీల బెల్లం 500 కేజీల ఆలయం కూడా పట్టుకుని తమ రికార్డులను వారి బ్రేక్ చేసుకున్నారు. పనితీరు లో నైపుణ్యం కనపరచినటువంటి ఎక్సైజ్ యంత్రాంగానికి హైదరాబాదులోని ఎక్సైజ్ భవన్ లో సోమవారం ప్రతిభ కనబరిచిన వారికి కాష్ రివార్డులు ప్రశంసా పత్రాలను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా అందించనున్నారు. 2024 సంవత్సరం నుంచి ఫిబ్రవరి 25 వరకు 35 కేసుల్లో ఈ రికార్డులను ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులు సాధించారు. ఖమ్మం జిల్లాలో భద్రాచలం, పాల్వంచ, అశ్వరావుపేట, కొత్తగూడెం ఎక్సైజ్ పోలీసుల మొత్తం 35 కేసుల్లో భారీగా గంజాయిని, బెల్లాన్ని పట్టుకోవడం పట్ల పట్టుకోవడంతోపాటు 35 వాహనాల్లో 11 కార్లను స్వాధీనం చేసుకున్న ఘనత కూడా భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకే దక్కింది. ఈ ఎక్సైజ్ పోలీసుల సేవలను గుర్తించినటువంటి డైరెక్టర్ నేడు వారందరికీ ప్రశంసా పత్రాలను అందించనున్నారు. కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయిలో యంత్రాంగానికి ఈ క్యాష్ అవార్డులు ప్రశంస పత్రాలు అందించనున్నారు.

# గ్రామ పంచాయతీ లలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 100% ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలి**
**మార్చ్ 31 లోపు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే 25% రాయితీ పొందవచ్చు**
**మార్చి 10 నుంచి 15 వరకు గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయాలి**
**పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 2 అక్షరం న్యూస్**
గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను2 నెరవేర్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు సమీక్ష నిర్వహించారు. ఎల్ఆ ర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ,లేబర్ టర్న్ అవుట్ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై కలెక్టర్ అధికా రులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపరీతమైన వ్యాధితో వీధి కుక్కలు భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

**ఓదెల/పెద్దపల్లి మార్చ్ 02(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో దాదాపు అన్ని గ్రామాలలో వీధి కుక్కలు విపరీతమైన అటువంటి వ్యాధితో ఉండడంతో ప్రజలంతా భయభ్రాంతులకు లోన్ అవుతున్నారు కుక్కలను చూసి ఏ ఒక్కరు కూడా ఇంటికి రానివ్వకపోవడంతో వాటికి తిండి దొరకక మనుసులపై ఎగబడుతున్నాయని చిన్న పిల్లల సైతం స్కూలుకు వెళ్లాలంటే భయభ్రాంతులకు లోన్ అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు కోతులు ఇటు కుక్కలు విపరీతమైనటువంటి వ్యాధితో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆ విపరీతమైన వైరస్ ఎక్కడ పిల్లలకు సోకుతుంది అన్న భయం వేటాడుతుందని కొన్ని కుక్కలు అయితే విపరీతంగా రక్తాలు కారుతూ ఇండ్లలోకి చొరబడుతున్నాయని వాటిని చూసి ప్రజలు భయపడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వీధికుక్కల వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని అదేవిధంగా విపరీతమైనటువంటి వ్యాధితో బాధపడుతూ దొరికిన కోడి పిల్లలను సైతం వెంటాడి తింటున్నాయని అదే తరుణంలో ఎవరైనా వాటి దరిదాపుగా వెళ్తే మీద పడి కరుస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు అదేవిధంగా కొన్ని గ్రామాలలో అయితే కొంతమంది యువకులు గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని ఇంత జరిగిన అధికారులు స్పందించకపోవడం చూచి చూడనట్టు వివరించడం పలు విమర్శలకు తావిస్తుంది పొద్దున లేవగానే అటు కోతులు ఇటు వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఒంటరిగా ఉండాలన్న తలుపులు తీసి ఎటైనా వెళ్లాలన్న ఇబ్బంది పడుతున్నారని పిల్లలు ఒంటరిగా స్కూలుకు వెళ్లాలన్న భయపడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వివాహ వేడుకలకు హాజరైన మాజీఎమ్మెల్యే: జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 2/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ఎ ల్లారెడ్డిమున్సిపల్ మాజీకౌన్సిలర్ భుంగారి రాములుతమ్ముడు చంద్రశేఖర్ వివాహమ హోత్సవాన్నిఘనంగానిర్వహించారుఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎల్లారెడ్డి మా జీఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరయ్యా రుఈ సందర్భంగాఆయననూతనవధూవ రులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలిపా రుఆయనవెంటబీఆర్ఎస్ పార్టీమండల అ ధ్యక్షుడు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలంసతీష్ కుమార్ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు మాజీ మున్సిపల్ కౌన్సిల ర్ ఎరుకల సాయిలు కొండాపూర్ మాజీ స ర్పంచ్ సత్యంబీఆర్ఎస్ నాయకులు శ్రీని వాస్ నాయక్ శ్రవణ్ కుమార్(రాజు) అర వింద్ గౌడ్ ఇమ్రాన్ సాజిద్ తదితరులు పా ల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ 2 తల్లాడ ( అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి బలవంతపు రవీంద్ర సరిత దంపతులకుమారుడు చి"వేదాన్ష్ అన్నప్రాసన వేడుక నూతనకల్ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, వారాల అజయ్, కాపా మహేష్, తాళ్ల వెంకటేశ్వర్లు, అంజయ్య భూక్య, కళ్యాణపు వెంకటయ్య, భూషణం, వంశీ, జమాల్, పాపారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం సైలో బంకర్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో చర్చించిన.. డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)**




హైదరాబాద్, మార్చి 2, 2025: భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు –కర్ణాటక రాష్ట్రాల సహఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి, కిష్టారం గ్రామానికి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సైలో బంకర్ కారణంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కేంద్ర బొగ్గు – గనుల శాఖ మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డికి వివరించారు.డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కిష్టారం గ్రామ సమీపంలో సైలో బంకర్ నిర్మాణంలో నాణ్యత లోపం, అక్రమ అనుమతులు, అలాగే బీటలు వాలిన బంకర్ వల్ల కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ ప్రజలు తీవ్ర ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. కిష్టారం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని, నిబంధనలను అతిక్రమించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ ఉదంతం పై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, సురక్షిత ప్రాంతంలో గ్రామ ప్రజలకు తక్షణ పునరావాసం కల్పించాలంటూ కేంద్ర మంత్రిని కోరారు.ఇంతేకాకుండా, సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో నిర్మించిన సింగరేణి కార్మికుల క్వార్టర్స్ లోపభూయిష్టంగా ఉండటమే కాకుండా అవకతవకలు చోటుచేసుకున్నాయని, దీనిపై కూడా సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డా. సుధాకర్ రెడ్డి కిషన్ రెడ్డికి వివరించారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తక్షణమే సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరుతానని, కిష్టారం గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కోయంబత్తూరులో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి విజిలెన్స్ విచారణ కోరిన విషయాన్ని కూడా డా. సుధాకర్ రెడ్డి కిషన్ రెడ్డికి తెలియజేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)**
ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా%ఒ%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ ..ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి,ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

## అంబడపూడి నాగరాజు కి నివాళులర్పించిన.. టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు,

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 వైరా( అక్షరంన్యూస్)**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని మాటూరుపేట నాలుగో వార్డ్ నందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అంబడపూడి నాగరాజు దశదిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్,కట్ల నాగరాజు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, పాణ్యం .భాస్కర్, యామాల భాస్కర్ తదితరులు ఉన్నారు.

## శ్రీపాదరావు జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 2 అక్షరం న్యూస్:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీడీవో పూర్ణచంద్రర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమములో సూపరిండెంట్ జి శ్రీధర్ ,సీనియరు సహాయకులు రంగు రవి,లక్ష్మణ్ ,సతీష్ ,సంపత్ మమత ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నం లింగయ్య, లక్ష్మి సేవలు మరువలేనివి



**పెద్దపల్లి రూరల్ మార్చి 1 అక్షరం న్యూస్**
కన్నం లింగయ్య, లక్ష్మి సంస్మరణర్థం 50 కిలోల బియ్యము, డాక్టర్ కన్నం ఆనందరావు ఆధ్వర్యంలో.. పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఆదివారం నాడు అందజేశారు. తన పెద్దమ్మ కన్నం లక్ష్మీ సేవలు మరువలేనివని దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు పల్లె శాంతిరాజ్ కొనియాడుతూ.. తనవంతుగా నిత్యవసర వస్తువులను ఆశ్రయముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నం లక్ష్మి కుటుంబ సభ్యులు జెస్సి, రమ, మనమరాలు డాక్టర్ అలేఖ్య, అఖిల, మనవలు యజ్ఞ దేవ్ , మిత్రదేవ్ లు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జన్మదినం సందర్భంగా అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి వెంకటేశ్వర్లు ఓదెలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అమ్మ పరివార్ ఎన్జీవో ఆర్గనైజేషన్ లో నడుస్తున్న పేదవారికి అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## వివాహ వేడుకలకు హాజరైన: వడ్డేపల్లి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 2/అక్ష రంన్యూస్:**
ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియ ర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఎల్లా రెడ్డి నియోజకవర్గంలోనిసదాశివనగర్ మం డల పాత్రికేయ మిత్రుడు భాస్కర్ రావు కు మార్తె వివాహవేడుకలకు హాజరైనూతన వ ధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తె లిపారుఈకార్యక్రమంలోఆయన వెంట ఆ యన అనుచరులు ఉన్నారు

## తప్పుడు డాక్యుమెంట్లు, డబుల్ రిజిస్ట్రేషన్లతో మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు ..

**ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)**
భూములు లేకపోయినా తప్పుడు రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా రుణాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.ఇటీవల నగరంలో భూమి క్రయవిక్రయాలు తగ్గడంతో అక్రమార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములకు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. తప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్లకు రుణాలు ఇప్పిస్తూ... రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న మధుర నగర్ ప్రాంతానికి చెందిన షేక్.బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడు కు చెందిన కొత్తపల్లి వేంకటేశ్వర్లు తిప్పర్తి అశోక్ కుమార్ ( ఆర్ ఐ రెవెన్యూ )పై కేసు నమోదు చేసి వీరి వద్ద నుంచి మరిన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. కొత్త రకం దందా వ్యవహారంలో మరింత లోతుగా విచారణ సాగుతుందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఘనంగా శ్రీ.పాదరావు జయంతి వేడుకలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 2, అక్షరం న్యూస్.**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతి కార్యక్రమాన్ని సుల్తానాబాద్ లో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఏ.పీ శాసన సభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజల నాయకునిగా, అజాత శత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధి లోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 02 అక్షరం న్యూస్:**
రామగిరి మండల కెమిస్ట్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం మండలంలోని స్థానిక సెంటినరీ కాలనీలో జరిగిన సమావేశంలో జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ గౌరవ అధ్యక్షునిగా బొద్దుల జగదీశ్వర్ ను, అధ్యక్షులుగా ఇల్లందుల బాపు, ప్రధాన కార్యదర్శిగా బొడిగె శ్రీధర్, కోశాధికారిగా చింతం కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క కెమిస్ట్ సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాదూరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కజంపురం రాజేందర్, కోశాధికారి పోలు సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట సంపత్ గౌడ్, తొడుపునూరి శ్రీధర్, సంతోష్, బొద్దుల సురేష్, సిహెచ్ మాణిక్యం, నాగుల వెంకటేష్, నాగుల కుమార్, నరసింహారెడ్డి, వారాల హరీష్, సంతోష్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికల ప్రధానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 03 అక్షరం న్యూస్:**
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్రపై రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన పాగాల తిరుమల ఇల్లందుల రామ్ చరణ్ కొక్కుల రంజిత్ లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆదివారం జ్ఞాపకలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ ముత్తే చంద్రమౌళి మాతంగి కుమార్ పిడుగు గట్టయ్య ఇల్లందుల సంజీవ్ గౌడ్ అనవేన రాయమల్లు మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుంట శోభ తదితరులు పాల్గొన్నారు.

## సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్నివెంటనే ఏర్పాటు చేయాలి

**– విత్తనాలు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి..**

**– మంత్రి పొన్న ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపాలి**

**–భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి.**

**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 02(అక్షరం న్యూస్ )**



సన్ ఫ్లవర్ విత్తనాలు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని ఇందుకు గాను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులందరూ కూడా సన్ఫ్లవర్ విత్తనాలు వేయడం జరిగిందని అక్కన్నపేట,హుస్నాబాద్ మరియు కోహెడ, చిగురుమామిడి మండలాల్లో వర్షాధారం తక్కువ ఉన్నటువంటి రైతులు సన్ఫ్లవర్ విత్తనాలు వేయడం జరిగింది. పంట చేతికి వచ్చే సమయం అవుతున్న నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ మార్కెట్ యందు కొనుగోలు కేంద్రము రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గానీ ఏర్పాటు చేయలేదు. దీనిని అలుసుగా తీసుకొని వ్యాపారులు కేవలం 4500 నుండి 5000 వరకు మాత్రమే కొనుగోలు చేయుచున్నారు.కానీ ప్రభుత్వము ధర 6000 ఉన్నది కాబట్టి బయట వ్యాపారులకు అమ్ముకుంటే రైతులు దోపిడీకి గురవుతున్నారు.కాబట్టి హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రమైన మార్కెట్ యార్డ్ లో సన్ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్నివెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై

# నిషేధాజ్ఞలు కొనసాగింపు....

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిఈ నిషేధాజ్ఞలు 01-03-2025 నుండి 01-04-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-03-2025 నుండి 01-04-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి మరియు 22 (2) ( ఎ)22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం లితేది 01-03-2025 ఉదయం 6:00 నుండి 01-04- 2025 ఉదయం 6 గంటల వరకులి ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఐజీ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి

# జ్ఞానమాల సందర్భంగా వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భారత రాజ్యాంగం రూపొందించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ మహనీయుల పండుగను గత రెండు నెలల కాలంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎఫ్ సి ఐ ఎక్స్ రోడ్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ బహుజన సంఘాల నాయకులు వచ్చారు అంబేద్కర్ భావజాలం కలిగిన వివిధ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ యువజన సంఘం నాయకులు తరలిరావడం జరిగింది అంబేద్కర్ గారికి ఘనంగా పూల మాల వేసి సత్కరించుకోవడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా బోధించు సమీకరించు పోరాడు అను రాజ్యాంగ పీఠికలోని హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు నడుము బిగించి ముందుకు రావాలని వారి వారి హక్కుల సాధన కోసం శ్రమించాలని కోరుకుంటున్నాం .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాలిఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేష్ బాబులిఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్. స మత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ కాంగ్రెస్ పార్టీ 3వ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ సానాపూర్ శ్రీనివాస్, చింతల సత్యంలిమూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా కో కన్వీనర్ పగడపల్లి నారాయణలంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురేష్ గారు రేవల్లి లక్ష్మణ్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణంలి గారు మరియు అధిక సంఖ్యలో బహుజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగిందిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మధ్యభారతం, దండకారణ్యం, ఛత్తీస్గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్క్లబ్లో సీనియర్ జర్నలిస్టు, డిఫెన్స్ పోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధ్యభారత దేశంలోని, దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు.అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు, దీనిని ప్రజలు, బుద్ధిజీవులు, మేధావులు ప్రజా సంఘాల నాయకులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ భారత దేశ సంపద మొత్తం 500 మంది చేతుల్లో ఉందని, దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ దేశ సంపదని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు అందరికీ వర్తింప చేయాలని, కనీస సదుపాయాలైన కూడు గుడ్డ విద్యా వైద్యం ఉపాధి మొదలైన సదుపాయాలు అందరికీ అందాలన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డు, ఆరవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/70 యాక్టు ను పైసా చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ ఆదివాసులకు రక్షణ కల్పించాలని కోరారు, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ మన దేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో బంధీ అయ్యి



నిరంకుశత్వంతో నియంతృత్వంతో బానిసత్వంతో మగ్గిపోతుంటే, ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వసంత్రం సిద్ధిస్తే, దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ సమానత్వం సాభ్రాదృతంతో బ్రతకాలని అందరికీ సమాన హక్కులు వర్తించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సార్వసత్తాక సార్వభౌమ సామ్యవాద ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగంగా రూపొందినప్పటికీ ఈ దేశ పాలకులు 78 సంవత్సరాల స్వతంత్ర దేశంలో పెట్టుబడిదారులకు దళారులకు కొమ్ముకాస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆవేదన చెందారు. బుద్ధి జీవులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు విద్యార్థులు యువకులు కార్మికులు కర్షకులు రైతులు మహిళలు అందరూ ఏకమై ఐక్య పోరాటాలతో రాజ్యాంగ రక్షణకు ముందుకు సాగాలని కోరారు.రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసులపై దాడులు ఆపి అక్కడ నెలకొల్పిన పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని, చత్తీస్గడ్ దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ కగార్ లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఈ విషయంపై సిట్టింగ్ జడ్జిని నియమించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్, బొడ్డుపల్లి రవి, లక్ష్మణ్, ప్రజాకవి, సామాజిక కార్యకర్త, ఏలేశ్వరం వెంకటేశ్, రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి రాములు, పార్వతక్క, సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్, ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్, నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్, కుమ్మరి మల్లేష్, మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్, బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్ , సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న, నరేష్, పెల్లి మల్లన్న, స్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## బేగంపేటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుక



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 03 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బేగంపేట చౌరస్తాలోని శ్రీపాద చిత్రపటం వద్ద దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరి కుమార్, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బర్ల శీను, రామగిరి మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, బేగంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల రాయమల్లు, మాదాసి శ్రీనివాస్, శ్రీరాముల కుమార్ యాదవ్, చుంచు శంకర్, లక్కర్తి మల్లయ్య, బొంతల రవి, బొంతల రమేష్, బొంతల సదానందం, శ్రీదార్ల రమేష్, బొజ్జ రామ్మూర్తి, బొజ్జ శ్రీనివాస్, గంధం రమేష్, ఇల్లందుల సతీష్, పాలపండ్ల రమేష్, మాదాసి రాయమల్లు, రేణుకుంట్ల కొమురయ్య, రేగల్ల రాజేశం, స్ కే కాజా ,యువజన కాంగ్రెస్ నాయకులు రంగం దశరథం, చోప్పరి సంజువ్, సందేల శ్రీనివాస్, కందుకూరి శ్యామ్, సందెల సంతోష్, కుమార్, లక్కర్తి శ్రీనివాస్, పిడుగు సతీష్, నాంపల్లి కుమారస్వామి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులకులి లివ్యతిరేకంగా పోరాడుదాం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలను విస్తృతంగా నిర్వహిద్దాం

### మార్త రాధక్కప్రదర్శిల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలులి



మార్చి ఒకటి నుండి 8 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు పెద్దంపేట గ్రామంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ మార్త రాధక్క విడుదల చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వాతంత్ర ఉత్సవాలు జరుపుకుంటున్న భారతదేశంలో స్త్రీలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయింది అన్నారు 114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభల సందర్భంగా మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది వరకట్టం వేధింపులు అత్యాచారాలు పనిస్థలో వేధింపులు వివక్షత స్త్రీ పురుషుల సమానత్వానికై పోరాడవలసిన అవసరం ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మనిషివేసి ధోరణి కొనసాగిస్తున్నారు కనీసం రక్షణ కల్పించే పరిస్థితి లేదు మణిపూర్ లో గాని యూపీలో గాలి ఏ వృత్తిలో ఉన్న లాంగిక వేధింపులు సామూహిక అత్యాచారాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి కార్పొరేట్ కంపెనీలు అమ్మాయిలను వ్యాపార వస్తువుగా చూస్తున్నారు తప్ప మనిషికి ఇచ్చే విలువనివ్వడం లేదన్నారు మతతత్వ బిజెపి పార్టీ మహిళకు కనీస గుర్తింపు లేకుంటే పోతుందన్నారుబేటి బచావో బేటి పడావో అని బాధలు చెప్పిన ఎక్కడ కూడా స్త్రీల పట్ల బీజేపీకి గౌరవమైన ఆలోచనలు లేవాలి అన్నారు మోడీ విధానాలపైన. ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మంద సతక్క లగిసేటి సత్యక్క ఉడుత సుగుణ పొన్నగంటి సునీత తాడిచర్ల రాజక్క గుండ మల్లేశ్వరి నాంపల్లి పోచమ్మ పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 02 అక్షరం న్యూస్**
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ సురేష్, డీఈఓ మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంభానికి పరామర్శ



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చి 2/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండలంలోని వె ల్లుట్ల గ్రామానికిచెందిన బెగరిలక్ష్మీశు క్రవా రం ప్రమాదవశాత్తు హైదరాబాద్ మృతి చెందారు విషయం తెలుసుకున్నకాంగ్రెస్ పార్టీ నాయకుడు వెల్లుట్లసంతోష్ కుమార్ ఆదివారం బెగరిలక్ష్మీ కుటుంబానికి వెళ్లి కు టుంబసభ్యులనుపరామర్శించి వారిలో మ నోధైర్యాన్ని కల్పించి తనప్రగాఢ సానుభూ తినితెలిపారుఆమెపవిత్ర ఆత్మకు శాంతి క లగాలని భగవంతున్ని ప్రార్థించారుఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్యనర్వ శంకర్ ప్రకాష్ దేవరాజ్ చి న్నసాయిలుమెంబర్ కాశిరం తదితరులు ఉన్నారు

## ఉచిత వైద్య శిబిరం ద్వారా పేదలకు

# మెరుగైన వైద్యం ఎమ్మెల్యే విజయ విజయ రామ

**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 02 (అక్షరం న్యూస్)**
ఉచిత మెగా వైద్య శిబిరం ద్వారా గ్రామాలలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని దీన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన బిగ్ టీవీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఓదెల మండలం,పోత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ టివి ఆధ్వర్యంలో ప్రతిమ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే . చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాల్లో బిగ్ టివి చేపట్టిన మెగా వైద్య శిబిరానికి అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 200కు పైగా మెగా వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లోనీ పేదలకు కార్పొరేట్ వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి వివిధ రకాల అవసరమైన శాస్త్ర చికిత్సలను కూడా ఉచితంగా ఇట్టి వైద్య శిబిరం ద్వారా అందించడం హర్షించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. బిగ్ టివి మరియు ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇట్టి వైద్య శిబిరంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల



వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులను ఉచితంగా తీసుకొని వెళ్లి బిగ్ టీవీకి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ప్రతిమ ఆసుపత్రి యాజ మాన్యని, డాక్టర్లను అభినందించారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రజనీకాంత్,అంబాల కొమురయ్య,పడాల రాజు, అక్కం రమేష్,రాగిడి రవీందర్ రెడ్డి,నిర్ల శ్రీనివాస్,బొంగోని శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి, డాక్టర్ రాజయ్య మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆయా కట్టుకు నీరు అందిస్తున్నాం

### ఉనికి కోల్పోతున్నామని అసత్య ప్రచారాలు మానేరు ఆయకట్టు పొలాలను సందర్శించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి.

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -02(అక్షరం న్యూస్**
.ప్రతి ఆయకట్టుకు నీరు అందిస్తున్నాం ప్రతిపక్షాలు తమ ఉనికిని కోల్పోతున్నామని భయంతో అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ముస్తాబాద్ మండలకాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయకట్టు పొలాల ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ముస్తాబాద్ మండలంలోని రైతాంగానికి ఆయకట్టు నుండి వచ్చే నీరు అందిస్తూనే ఉన్నాం అని,అసత్య ప్రచారాలు చేసి ఓ నాలుగు ఐదుగురు రైతులను వెంబడి వేసుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం పెట్టడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రైతులు ఆయకట్టు ప్రాంతం దగ్గర కాకుండా బోరుబావుల మీద ఆధారపడి ఉన్న రైతులు భూగర్భ జలాలు అడుగంటి ఎక్కడో తక్కువ పొలాలు ఎండిపోతే దానిని భూతద్దంలో పెట్టి పదేపదే కాంగ్రెస్ అంటూ కరువని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు రెండు ఎకరాలు సాగు చేసుకునే రైతులు నాలుగు ఎకరాలు సాగుచేస్తున్నారని 10 ఎకరాలు సాగు చేసే రైతు 20 ఎకరాల వరకు సాగుచేస్తూ ఎక్కువ దిగుబడి వస్తుంది కాబట్టి ఆ విధంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి అని అంతేతప్ప మానేరు కాలువ కింద కానీ ఎక్కడ నుంచి వచ్చే దగ్గర పొలాలు ఎండిపోతున్నాయి అంటూ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ వారంలో రెండు రోజులు ఇక్కడే ఉంటా మీ యోగక్షేమాలు చూసుకుంటా అని చెప్పి ప్రగల్భాలు పలికి కనీసం ఈ నియోజకవర్గానికి ఆరోనెలకు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడకుండా తిరుగుతున్నాడని ఏద్దేవా చేసారు. సిరిసిల్ల నియోజకవర్గం లోని రైతులందరూ కేటీఆర్ పై వాళ్ళ అనుచరుల అసత్య ప్రచారాలపై విరుచుకుపడాలని వాళ్లను ప్రశ్నించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నామన్నారు సమీపంలో ఉన్న హరీష్ రావు రంగనాయక సాగర్ లాంటి ఎన్నో కాలువలు తవ్వించి చెరువులు నింపుకుంటే మన సిరిసిల్లకు గుండెకాయ అయినటువంటి మానేరులో తట్టెడు మట్టిని తీయలేని ఎవరైనా ఉన్నారా అంటే అది కేటీఆర్ అని చెప్పక తప్పదు అన్నారు.పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కనీసం ఈ మానేరు కింది కాలువలను సరి చేయకుండా ఈ సిరిసిల్ల నియోజకవర్గములో కేటీఆర్ ను అడుగడుగునా అడ్డుకోవాలని రైతులను కోరుతున్నామన్నారు . ఏ పదవి ఉన్నా లేకున్నా సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో రైతులు సుభిక్షంగా ఉండాలని నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఇరిగేషన్ అధికారులతో, ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ఈ నియోజకవర్గానికి సాగు నీరు అందిస్తున్న కేకే మహేందర్



రెడ్డి రైతుల పక్షాన సిరిసిల్ల నియోజకవర్గం పక్షాన మండల ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియచేశారు ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోకపోతే చర్యకు ప్రతి చర్యలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు రైతులకు ఏదైనా మేలు చేయాలి అని అనుకుంటే కాలువల్లో కూరుకుపోయినటువంటి మట్టిని లేకపోతే చెట్లను తొలగించి పనికిరావాలని టిఆర్ఎస్ నాయకులను కోరుతున్నాం అంతేతప్ప నలుగురు కూడిన దగ్గర వచ్చి పిచ్చి పిచ్చి అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకోపోమని హెచ్చరించారు ఈ . ఈ సందర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఏఎంసి చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి , వేముల సత్తము ,రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్రెడ్డి, మట్ట రమణారెడ్డి, ఏర్దండి మహేందర్,మామిళ్ల శ్రీకాంత్, వెంకట్రావుపల్లి రాజిరెడ్డి, తలారి నర్సింలు, ఆంజనేయులు, రామ్ రెడ్డి, రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధల తో హార్వెస్టర్ యజమాని ఆత్మహత్య



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 02(అక్షరం న్యూస్)**
పో పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొలనురు శివారులో హార్వెస్టర్ యజమాని అప్పుల బాధలు తట్టుకోలేక జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది స్థానిక వివరాలకు వెళ్తే మృతుడు సిరికొండ సదయ్య 43 సంవత్సరాలు కులం కుమ్మరి అల్లిపురం గ్రామం సుల్తానాబాద్ మండలం అనే వ్యక్తి ఐదు సంవత్సరాల క్రితం రూపాయలు 10 లక్షలు అప్పుచేసి సెకండ్ హ్యాండ్ హార్వెస్టర్ కొన్నాడు సరిగా గిరాకీ లేక తరచూ రిపేర్ రావడం వల్ల చేసిన అప్పులు తీర్చలేక పోతున్నానే బాధతో జీవితంపై విరక్తి చెంది కొలనూరు గ్రామ శివారులో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య సిరికొండ రాజమణి అల్లిపురం గ్రామం సుల్తానాబాద్ మండలం ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపినారు

## శ్రీపాదరావు జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 02 అక్షరం న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 జయంతి సందర్భంగా ఆదివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు నిత్యావసర సరుకులు వితరణ చేసిన చాంద్ పాషా ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట చంద్రయ్య, మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, ఎల్లె రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, తాజా మాజీ వార్డ్ సభ్యులు తీగల లతా సది, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, సందెల కుమార్, తులసి రామ్ గౌడ్, వేగుళ్ళ రవీందర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడి సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 2/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన విద్యరవి ఎల్లారెడ్డి పట్టణ పద్మశా లి సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఇటీవ ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ సందర్భం గామాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డిమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ ఆదివారంఆయనకుమర్యా దపూర్వకంగా కలిసిశాలువాతోసన్మానించి శు భాకాంక్షలు తెలిపారువీరితోపాటు మాజీ జెడ్పిటిసి సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పం చ్ శ్రీనివాస్ రెడ్డిఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ గఫర్ మాజీ ఎంపీటీ సీ షెకావత్ అలీ లింగం ముజిబ్ తదితరు లున్నారు

## దూదిళ్ళ శ్రీపాద రావుకి నివాళి



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 02(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం కొలనూరు రైల్వేగేట్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కి.శే శ్రీ దుద్ధిల్లా శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నారువారు మాట్లాడుతూ తాను బ్రతికి ఉన్నన్ని రోజులు పెదప్రజల కొరకు ఎంతగానో కృషి చేసారు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టంసుఖలలో పలుపంచుకుంటూ ప్రజాసేవలోనే మరణించాడు అని అన్నారుఈ కార్యక్రమంలో గట్టు సమ్మయ్య, పల్లపు కొమురయ్య , కర్క మోహన్ రెడ్డి,ఆసరి వెంకటేష్, అమ్ముల శంకర్, మేరా శంకరయ్య, గుండేటి సాగర్,గడ్డం రత్నం,బండి ఐలయ్య,పెండెం శ్రీనివాస్ పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నూతనగృహప్రవేశకార్యక్రమానికి హాజరైన మండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు: కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 2/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని రు ద్రారం గ్రామానికి చెందిన బయాగోని నారా యణ నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కా ర్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు కురుమ సాయిబాబా హాజరై నారాయ ణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు ఆయనవెంట ఆశమొల్ల సాయిబాబా కురు మ రాము తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లకావత్ గిరిబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

ఏన్కూర్ మండల కేంద్రంలో జరిగిన కేసుపల్లి మాజీ ఎంపీటీసీ బానోత్ వెంకటేశ్వర్లు సరోజని దంపతుల కుమార్తె బానోత్ అనూష - శ్రీను వివాహ వేడుకకు హాజరై నూతన వదూవరులను అక్షింతలు వేసి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూక్యా సేవా, రాహుల్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: పట్టణంలోని వూకంటి గోపాలరావు కుమారుడు సుమంత్, రేష్మిత ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొని సుమంత్, రేష్మిత లను ఆశీర్వదించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు , అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , కాంగ్రెస్ నాయకులు,పొంగులేటి మువ్వా అభిమానులు పాల్గొన్నారు .

## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/2 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన బలవంతపు రవీంద్ర సరిత దంపతుల కుమారుడు దేవాన్ష్ అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట వరికొల్లి వంశీ, వీరబాబు, ముదిరాజ్ భరత్ బాబు, ఏసోబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

జనగామ /రఘునాథపల్లి/(అక్షరంన్యూస్)మార్చి 02

మూడు దశాబ్దాల తర్వాత పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయతతో 3 కలుసుకున్న సంఘటన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం చోటు చేసుకుంది. రఘునా థపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుక ఉన్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒక్క చోటకు చేరి..చిన్న నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ సందడి చేశారు. పరస్పరం ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి గురువులు హన్మంతరావు. ఉమామహేశ్వర్, బలరాం, కృష్ణారావు, వాసుదేవరావును శాలువాలతో సత్కరించి, సరస్వతి దేవి చిత్రపటాలను అందజేశారు,తాము చదవుకున్న



పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన రికార్డులను భద్రపర్చడానికి బీరువాను బహుకరించారు. కార్య క్రమంలో కొలుపుల మల్లేష్, మంతెన సంతోష్, విజయ్కుమార్, ప్రశాంత్, సుధాకర్, కవిత, శైలజ, మహబూబీ, యాదగిరి,శ్రీనివాస్, గీతారాణి, స్వర్ణలత, శారద, సత్యనారయణ, రాజయ్య, ఉమారాణి, లావణ్య, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు పాలించి ప్రజా సమస్యలను పరిష్కరించ లేకపోయిన సన్యాసి కేసిఆర్





- ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే నిలదీయండి ..
- కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు .. మార్చి 31 లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం..
- ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోగా స్వయం ఉపాధి పథకాలకు 6,000 కోట్లు ..
- తెలంగాణ రైజింగ్ ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు..
- వనపర్తి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బి ఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బి ఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషి తో పాటు కేటీఆర్ హరీష్ లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేకపోతు న్నారన్నారు. పదేళ్లు పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

### మార్చి 31 లోగా రైతు భరోసా జమ....

గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల




భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బి ఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14,870 కోట్ల ను డిస్కంకు రైతుల పక్షాన ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామని, ఇందుకుగాను ప్రభుత్వం డిస్కంకు 1,689 కోట్లను చెల్లించిందన్నారు. రైతులు వేసిన పంటలు పకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రైతుల తరపున 1,514 కోట్లు కట్టామన్నారు. సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ చొప్పున చెల్లిస్తున్నామని, ఇందుకు గాను 1,804 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ లకు కాస్మెటిక్స్ డైట్ చార్జీలను ఒక్క రూపాయి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం పెద్ద మనసుతో 40 శాతం పెంచిందన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న సన్నాసులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి ఏ ఒక్క భవనం నిర్మించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 60 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి ఒక్కొక్క స్కూల్కు రూ. 2,00 కోట్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిత్యం 18 గంటల పాటు పనిచేసి సంపాదించిన ప్రతి పైసాను ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు

### వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం....

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు 6,000 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల లోగా 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2,200 జరిగిందన్నారు.విద్యార్థి దశ నుంచి ఇక్కడి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులు మైనార్టీ బీసీల గురించి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించ లేదన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల భారం వేసినప్పటికిని, తమ ప్రభుత్వం ఏమాత్రం అధైర్య పడకుండా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు లిఖించదగిందన్నారు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇందుకుగాను 22,000 కోట్లను మూడు నెలల్లో వేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్ని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రజలను మోసం చేసిందని , తమ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 7 వేలఇళ్లను మంజూరు చేసి, మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇండ్లను నిర్మించడం కోసం ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసామన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం దావూస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1,80,000 కోట్ల అగ్రిమెంట్లను చేసుకుని వచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిని కేసిఆర్,కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని కుట్రలు చేసినా ఏ మాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలి .. తుమ్మల




- సంఘాన్ని రాజకీయ చట్రంలోకి లాగొద్దు... సత్యవాణి
- ఆదర్శంగా పనిచేయాలి... తాతా మధు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం : సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కమ్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ ఆదివారం స్వర్ణ భారతి కల్యాణ మండపం లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం నుంచి ఖమ్మం లో కమ్మ సంఘం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అనేక మంది ప్రముఖులు తమ స్వంత ఖర్చు తో ఈ సంఘనికి సమాజంలో మంచి పేరు తీసుకు వచ్చారాన్నారు.

సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గొట్టిపాటి సత్యవాణి మాట్లాడుతూ కమ్మ వారు శాతాబ్దాలుగా ఎంతో మందికి, ఎన్నో రంగాలలో ఆదర్శంగా ఉన్నారాన్నారు. సంఘన్ని రాజకీయ చట్రంలో భీగించవద్దన్నారు. ఒకరిద్దరి తో సంఘం ముందుకు వెళ్ళదని, అందరూ కలిసి పనిచేయాలన్నారు. పిల్లలకు చరిత్ర చెప్పాలని, కుటుంబ పూర్వీకుల గురించి తెలియ చేయాలని, తద్వారా కుటుంబ బంధాలను మరింత పటిష్ట పరచ్చాలనారు. మహిళలను గౌరవించడం భారతీయ చరిత్ర లో ఉందని, దానిని విస్మరిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంల్ సి తాతా మధు మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమంల ద్వారా దేశంలోనే సంఘానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టీజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డిసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, సంఘ అధ్యక్షులు కొల్లు రఘు, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, మండదపు సుధాకర్, నున్నా మాధవారావు, ఎన్నికల అధికారులు నవీన్ చైతన్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ / మార్చి02 / అక్షరం న్యూస్ : గణనాధుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సన్ సిటీ వినాయక ఆలయంలో కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన తుమ్మల ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న .జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం , దీనివల్ల చాలామంది పేద ప్రజలకు , విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా,

జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాపె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ ,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మార్చి 02 :

మూడు దశాబ్దాల తర్వాత పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయతతో 3 కలుసుకున్న సంఘటన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం చోటు చేసుకుంది. రఘునా థపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుక ఉన్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒక్క చోటకు చేరి..చిన్న నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ సందడి చేశారు. పరస్పరం ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి గురువులు హన్మంతరావు. ఉమామహేశ్వర్, బలరాం, కృష్ణారావు, వాసుదేవరావును శాలువాలతో సత్కరించి, సరస్వతి దేవి చిత్రపటాలను అందజేశారు,తాము చదవుకున్న పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన రికార్డులను భద్రపర్చడానికి బీరువాను బహుకరించారు. కార్య క్రమంలో కొలుపుల మల్లేష్, మంతెన సంతోష్, విజయ్కుమార్, ప్రశాంత్, సుధాకర్, కవిత, శైలజ, మహబూబీ, యాదగిరి,శ్రీనివాస్, గీతారాణి, స్వర్ణలత, శారద, సత్యనారయణ, రాజయ్య, ఉమారాణి, లావణ్య, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం.. స్వీయ ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టాలి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ / మార్చి02 / అక్షరం న్యూస్ :

ఆరోగ్యమే మహాభాగ్యం.. స్వీయ ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం బంజారాహిల్స్ విరంచి కార్పొరేట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిత్య క్లినిక్ ఇంచార్జ్ రాజారాం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఉచిత వైద్య శిభిరాల ద్వారా మన ఆరోగ్య సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం సైతం ప్రజల వైద్యానికి పెద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి వైద్య శిభిరాలను సద్వినియోగించుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ మేరకు నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 02: ఆక్రమంగా ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. నరేష్ తెలిపారు. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం మండలంలోని మంగలిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక పక్కన ఉన్న వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన నాసగోని సుమన్, ట్రాక్టర్ డ్రైవర్ నాసగోని రాజశేఖర్, వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ నవీన్, రఘునాథపల్లికి చెం దిన నూనె యాదగిరి, దండ్ల నర్సయ్య, నూనె వీరయ్యను ఆదివారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, ట్రాక్టర్ ను మై నింగ్ అధికారులతో పాటు జనగామ ఆర్డీవోకు అప్పగించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఆక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.నరేష్ హెచ్చరి%శీ%చారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ , ప్రముఖ వైద్యులు శీలం పాపారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు . రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో దడల రఘు , చింతల వెంకన్న , అందెల సాయి , పత్తికొండ శ్రీను , ఆవుల ఉపేందర్ , మంగ , ధనలక్ష్మి , రఘుపతీ , సైదన్న రావు , ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఓటీటీలో సంక్రాంతి.. షాక్‌లో అభిమానులు






సంక్రాంతి బరిలో ప్రేక్షకులను విపరీతంగా అలరించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్) అవుతోంది. ఇటు టెలివిజన్ ప్రీమియర్‌గానూ ప్రసారమవుతోంది. కానీ సినిమా నిడివి విషయంలో మాత్రం పెద్ద షాక్ ఇచ్చింది. థియేటర్‌లో 2 గంటలా 24 నిమిషాలు ప్రదర్శితమవగా, ఓటీటీలో ఆ సమయం తగ్గిపోయింది. జీ5లో కేవలం 2 గంటలా 16 నిమిషాల నిడివితో సినిమాను స్ట్రీమ్ చేశారు. దీంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. థియేటర్ వెర్షన్‌లో నిడివి కారణంగా కొన్ని కామెడీ సన్నివేశాలను దర్శకుడు అనిల్ రావిపూడి తొలగించారని, అవి ఓటీటీలో యాడ్ చేస్తారంటూ గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే!

ముఖ్యంగా సినిమా ఫ్లాష్‌బ్యాక్‌లో మీనాక్షి చౌదరి, వెంకటేశ్‌ల మధ్య కొన్ని కామెడీ సీన్స్‌ను యాడ్ చేయనున్నారంటూ ప్రచారం జరిగింది. ఎక్స్‌ట్రా సీన్స్ యాడ్ చేయడం పక్కనపెడితే ఉన్న సన్నివేశాలనే కట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటివరకూ థియేటర్‌లో అలరించిన పలు చిత్రాలన్నీ ఓటీటీలో అదనపు నిడివితో వచ్చాయి. సంక్రాంతికి థియేటర్‌లో వినోదాల విందును పంచిన ఈ మూవీ మాత్రం తగ్గిన నిడివితో రావడం అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తోంది. దాదాపు 8 నిమిషాల నిడివి ఉన్న సన్నివేశాలకు కత్తెర వేశారు. దీనిపై టీమ్ అధికారికంగా స్పందిస్తుందేమో చూడాలి.

# నాకు సంబంధం లేదు.. కాస్త అప్రమత్తంగా ఉండండి





బాలీవుడ్ హీరోయిన్ విద్యా బాలన్‌కు సంబంధించిన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియోలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఎలర్ట్ మెసేజ్ వదిలారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అవన్నీ ఏఐ టెక్నాలజీతో క్రియేట్ చేసిన డీప్ ఫేక్ వీడియోలని నెటిజన్లు అప్రమత్తగా ఉండాలని తెలిపారు.

"సోషల్‌మీడియా(, వాట్సాప్ గ్రూపుల్లో ఈ మధ్యకాలంలో నాకు సంబంధించిన పలు వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే, అవన్నీ ఏఐ జనరేటెడ్‌వి. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ వీడియోలను సృష్టించడం, వైరల్ చేయడంలో నా ప్రమేయం లేదు. అందులోని కంటెంట్‌ను కూడా నేను ఏమాత్రం అంగీకరించను. కాబట్టి, సోషల్ మీడియాలో వీడియోలు షేర్ చేసే ముందు దయచేసి వాటి గురించి పూర్తి సమాచారం తెలుసుకోండి. ఏఐ జనరేటెడ్ కంటెంట్ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా ఉండండి" అని విద్యా బాలన్ పేర్కొన్నారు. డీప్ ఫేక్ టెక్నాలజీ వల్ల ఇప్పటికే ఎంతోమంది నటీమణులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రష్మిక, దీపికా పదుకొణె, కత్రినా కైఫ్, అలియా వంటి స్టార్స్ ఈ తరహాలో ఇబ్బంది పడ్డవారే.

# సందిగ్ధంలో డైరెక్టర్ శంకర్!

గతంలో స్టార్ డైరెక్టర్ శంకర్‌తో సినిమా చేయడానికి యువ కథానాయకులు ఉవ్విళ్ళూరే వాళ్ళు. స్టార్ హీరోలైతే... ఆయన నుండి పిలుపు కోసం వేచి ఉండేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శంకర్ ఎవరితో అయినా సినిమా చేస్తాను అంటే... సదరు హీరోలు ఏదో ఒక వంక చెప్పి తప్పించుకునే పరిస్థితి వచ్చేసింది. భారీ అంచనాలతో రూపుదిద్దుకున్న 'ఇండియన్ -2' (%×అంఖుఅ% -2) తో పాటు దాని వెనుకే వచ్చిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' (%+ఖఎవ జష్ట్రుఅస్త్రవతీ%) దారుణంగా పరాజయం పాలు కావడమే దానికి కారణం. సినిమా భారతీయుడు 2భారతీయుడు భారతీయుడు. పరాజయాల పలకరింపుకు తోడు... శంకర్ ను కాపీ రైట్ యాక్ట్ సైతం చాలా ఉక్కిరి బిక్కిరి చేసింది. దాదాపు పది కోట్ల విలువైన ఆయన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. దీనికి తగ్గట్టుగా శంకర్ ఇప్పుడు వాట్ నెక్ట్స్ అనేది తేల్చుకోలేకుండా ఉన్నాడట. 'ఇండియన్ -2' చిత్రాన్ని తీస్తున్నప్పుడే దానికి మరో భాగంగా 'ఇండియన్ -3' ని తెరకెక్కించాడు. కొద్ది రోజుల షూటింగ్ మినహా ఈ సినిమా పూర్తయిపోయింది. అయితే 'ఇండియన్ -2' ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో ఈ భాగాన్ని ఓటీటీలో విడుదల చేస్తారన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కు ముందు... ఓటీటీలో కాదు థియేటర్లలోనే 'ఇండియన్ -3' వస్తుందనే ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ సినిమా గురించిన ఊసే లేదు.

# చిత్రోదయం

# అమ్మాయిలకు మెసేజ్‌లు.. వివరణ ఇచ్చిన హీరో



అమ్మాయిలను ఆకర్షించేలా నటుడు మాధవన్ మెసేజ్‌లు చేస్తుంటారని, ఆన్‌లైన్ వేదికగా యువతులకు మాత్రమే సందేశాలు పంపుతారంటూ ఎన్నో రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఆయన క్లారిటీ ఇచ్చారు. అవన్నీ అసత్యాలు మాత్రమేనని తాజాగా ఓ కార్యక్రమంలో చెప్పారు. ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణమైన సంఘటన గురించి వెల్లడించారు.

"నేను సోషల్ మీడియాలో తక్కువగా కనిపిస్తా. అభిమానులకు కూడా త్వరగా రిప్లైలు ఇవ్వను. కొంతకాలం క్రితం ఇన్‌స్టాలో నాకొక అమ్మాయి సందేశం పంపించింది. నేను నటించిన ఓ సినిమా గురించి ఆమె వివరణాత్మకంగా మెసేజ్ చేసింది. "సర్ మీరంటే నాకెంతో ఇష్టం. మీరు నటించిన ఆ సినిమా చూశాను. ఇది నాకెంతో ఇచ్చింది. మీరు అద్భుతమైన నటుడు అందులో సందేహం లేదు. ఇందులో మీ నటన చాలా బాగుంది. మీరు నాలో ఎంతో స్ఫూర్తి నింపారు" అని పేర్కొంటూ ముద్దులు, హార్ట్ ఎమోజీలు జత చేసింది.( ఆమె అంతలా అభిమానం చూపించినప్పుడు స్పందించకపోతే బాగోదు కనుక నేను కూడా 'థాంక్యూ సో మచ్. గాడ్ బ్లెస్ యు' అని రిప్లై ఇచ్చాను. ఆ యువతి.. తన పోస్ట్‌లోని సగం (ముద్దు, హార్ట్ ఎమోజీలు- Madhavan HUgs and kisses), నా పోస్ట్‌ని కలిసి స్క్రీన్ షాట్ తీసుకుని సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. మాధవన్ నాకు సందేశం పంపారని షేర్ చేసింది. అది చూసిన చాలా మంది నేను ఆమెకు ముద్దు, హార్ట్ ఎమోజీలు పంపించానని అనుకున్నారు. యువతలను మభ్యపెట్టేలా సందేశాలు పంపుతానని మాట్లాడుకున్నారు. ఆ సంఘటన తర్వాత సోషల్‌మీడియా వాడకం విషయంలో ఎంతో క్లారిటీతో ఉంటున్నా" అని మాధవన్ తెలిపారు.

# తండేల్ సందడి ఎప్పుడంటే






నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'తండేల్' శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు వేటకు వెళ్లి, పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు దర్శకుడు చందూ మొండేటి. సాయిపల్లవి (%ఖుఅ జుఖశ్రీశ్రీఖజఅ%) కథానాయిక. ఫిబ్రవరి 7న విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి నాగచైతన్య కెరీర్‌లోనే మంచి కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్‌కు (అందుబాటులోకి రానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్ ఎక్స్ వేదికగా తెలియజేసింది.

కథ:

రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) మత్స్యకారులు కుటుంబానికి చెందిన వారు. చిన్నప్పటి నుంచి ఒకరంటే ఒకరికి ప్రాణం. సముద్రంలో చేపలు పట్టడం రాజు జీవనాధారం. తొమ్మిది నెలలు సముద్రంలో ఉంటే, మూడు నెలలు ఊర్లో ఉంటాడు. ఆ తొమ్మిది నెలలు రాజు, సత్య ఒకరికోసం ఒకరు విరహవేదనతో రగిలిపోతుంటారు. ఫోన్‌లో మాట్లాడే ఒక్క రోజు కోసం నెలంతా ఎదురు చూస్తుంటారు. ఈ దూరం భరించలేని సత్య, వేటకు వెళ్తే ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో అనే భయంతో ఇక ముందు వేటకు వెళ్లవద్దని, ఊళ్లోనే ఉండి ఏదైనా పని చూసుకోమని చెబుతుంది. అలాగే అని మాటిచ్చిన రాజు, మళ్లీ సముద్రంలోకి వేటకు వెళ్లిపోతాడు. దాంతో రాజుపై అలకతో అతనికి దూరమవుతుంది. ఇద్దరి మధ్య మాట మంచి ఏమీ ఉండదు. సముద్రంలో వేటకు వెళ్లిన రాజు.. అతని బృందం22 మంది ప్రయాణించే బోటు తుఫాను తాకిడికి పొరపాటున పాకిస్థాన్ బోర్డర్‌లోకి ప్రవేశిస్తుంది. దాంతో అనుకోని పరిణామాలు ఎదురవుతాయి. పాకిస్థానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. దాంతో సత్య, రాజుల మధ్య దూరం మరింత పెరుగుతుంది. మళ్లీ వారిద్దరూ ఎలా కలిశారు? పాకిస్థాన్ చెర నుంచి ఎలా భయపడ్డారు అనేది కథ.

# ధనుష్ దర్శకుడు.. మేనల్లుడు హీరో .. సినిమా ఎలా ఉందంటే

## సినిమా రివ్యూ: 'జాబిలమ్మ నీకు అంత కోపమా

విడుదల తేది: 21-2-2024

నటీనటులు: పవీష్ నారాయణ్, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థోమస్, వెంకటేశ్ మీనన్, రబియా ఖాటూన్, రమ్యా రంగనాథన్, ఆడుకాలమ్ నరేన్, శరణ్య, ఆర్ శరత్‌కుమార్, ప్రియాంక మోహన్ తదితరులు.

సాంకేతిక నిపుణులు

కెమెరా: లియోన్ బ్రిటో సంగీతం:జీవీ ప్రకాశ్‌కుమార్ ఎడిటింగ్: ప్రసన్న జీకే

నిర్మాతలు: ధనుష్‌బీ కస్తూరి రాజా, విజయలక్ష్మీ కస్తూరి దర్శకత్వం: ధనుష్

తమిళ నటుడు ధనుష్ మల్టీ టాలెంటెడ్ పర్సన్. నటుడిగానే కాకుండా, గాయకుడిగా, దర్శకుడిగా నిరూపించుకున్నారు. గత ఏడాది రాయన్ చిత్రానికి దర్శకత్వం వహించి సూపర్‌హిట్ అందుకున్నారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన చిత్రం 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. ఆయన మేనల్లుడు పవిష్ నారాయణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఆయన చేసిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు నెట్టింట హల్‌చల్ చేశాయి. ట్రైలర్‌లో 'జాలీగా రండి.. జాలీగా వెళ్లండి' అని ధనుష్ చెప్పిన డైలాగ్ సినిమాపై మరింత ఆసక్తి పెంచింది. మరీ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంది అన్నది చూద్దాం.

కథ:ప్రభు (పవిష్) ఒక చెఫ్. ఇంట్లో అతనికి పెళ్లి సంబంధాలు చూస్తారు. అప్పటికే నీలా (అనికా సురేంద్రన్)తో అతనికి బ్రేకప్ అవుతుంది. తదుపరి పెళ్లి చూపుల్లో అమ్మాయి (ప్రియా ప్రకాష్ వారియర్)ని చూసి ప్రభు షాక్ అవుతాడు. ఇద్దరూ చిన్నప్పుడు క్లాస్‌మేట్స్. వారం రోజులు జర్నీ చేశాక పెళ్లి మీద నిర్ణయం తీసుకోవాలనుకుంటారు. అయితే నీలా పెళ్లి పత్రిక చూసి ప్రభు డీలా పడతాడు. తన ఫ్రెండ్ అడగగా నీలా కథతో ప్రేమకథ, బ్రేకప్ గురించి చెబుతాడు. నీలా తండ్రితో ప్రభుకి మధ్య సమస్య ఏంటి? ఇద్దరూ బ్రేకప్ చెప్పుకోవడానికి కారణమేంటి? డెస్టినేషన్ వెడ్డింగ్‌లో పరిచయమైన అంజలి (రమ్య రంగనాథన్) ఏం చేసింది? నీలా పెళ్లి ఎవరితో జరిగింది అన్నది సింపుల్‌గా కథ.

# క్రీడోదయం

## సత్యభామరా.. సవాల్ చేయకు చంపేస్తా



ఆనంది వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో నరేష్ బాబు పి. నిర్మించిన 'శివంగి'. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు చక్కని స్పందన వచ్చింది. ఆదివారం ఈ సినిమా థ్రిల్లింగ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. 'అందరి జీవితంలో గుడ్ డే, బ్యాడ్ డే అని ఒక రోజు వుంటుంది. కానీ నా జీవితంలో రెండూ ఒకే రోజు జరిగాయి' అంటూ ఆనంది చెప్పిన డైలాగ్ తో ఓపెన్ అయిన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ సాగింది.
వరలక్ష్మి శరత్‌కుమార్ కు ఆనందిని విచారించడం చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఆనంది జీవితంలో జరిగిన విషయాలు చాలా సస్పెన్స్ ఫుల్ గా ప్రజెంట్ చేశారు. సత్యభామ క్యారెక్టర్లో ఆమె పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. సత్యభామరా .. సవాల్ చేయకు చంపేస్తా' అనే డైలాగ్ అదిరిపోయింది. మార్చి 7న రిలీజ్ కానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది.

## అట్లీతో సినిమా.. అదే సమస్య



అల్లు అర్జున్( తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. త్వరలో అఫీషియల్‌గా ఈ విషయం బయటకు రానుందని కూడా టక్ నడుస్తోంది. వీరిద్దరి కలయిక అంచనాలు భారీగా ఉంటాయి. ప్రస్తుతం అట్లీ వరుస హిట్‌లతో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే.. అట్లీతో ఓ సమస్య వుంది. ఈ మధ్యన ఆయన రెమ్యునరేషన్ రూ.100 కోట్లకు పెంచేశారు. ఇది చూసి బడా నిర్మాతలే వెనక్కు తగ్గుతున్నారు. 'జవాన్' సినిమా తరవాత అట్లీ రేంజ్ మారింది.
పుష్ప సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ కూడా జాతీయ స్థాయిని దాటుకుపోయింది. ఆయన కూడా రూ. 150 కోట్లు రెమ్యునరేషన్‌లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. ఈ సినిమా గీతా ఆర్ట్స్‌లో చేసినా పారితోషికం అయితే ఇవ్వాల్సిందే. అంటే దర్శకుడుకీ, హీరోకీ రూ.250 కోట్లు అయిపోతుంది. బన్నీ మార్కెట్ ఉంద కాబట్టి, ఆమాత్రం ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్ధంగానే ఉంటారు. అయితే అట్లీ రూ.100 కోట్లు ఇచ్చే స్థాయి ఉందా? అన్నది ప్రశ్న. అట్లీకి అంత ఇవ్వలేకే.. తమిళ నిర్మాతలు సైడ్ అయిపోతున్నారు. ఇప్పుడు బన్నీ అట్లీ ప్రాజెక్ట్ ఎవరు తీసుకున్నా.. పారితోషికం దగ్గరే ఇష్యూ వస్తుంది. బన్నీకి ఇవ్వడానికి ఏ నిర్మాత వెనకడుగు వేయడు. అట్లీకి రూ.100 కోట్లు ఇవ్వడమే సమస్య. తమిళ నిర్మాతలే అట్లీని నమ్మకపోతే తెలుగులో ఎవరు నమ్ముతారు? అట్లీకి ఉన్న క్రేజ్‌ను బట్టి డిమాండ్ ఉండటం సహజం. కానీ మరీ రూ.100 కోట్లు అనే సరికి నిర్మాతలు వెనకడుగు వేస్తున్నారు. మరి ఈ సమస్యకు పరిష్కారం ఎలా ఉంటుందో చూడాలి.

## ప్రియమణితో కలిసి వస్తున్న ఆఫీసర్




ఈ యేడాది మలయాళ చిత్రాల అనువాదాల హంగామా తెలుగులో బాగా పెరిగింది. జనవరి నెలలో 'మార్కో', 'ఐడెంటిటీ' చిత్రాలు తెలుగులో అనువాదం కాగా, మార్చిలోనూ మరో రెండు మలయాళ అనువాదాలు రాబోతున్నాయి. మార్చి 27న మోహన్ లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ నటించి, డైరెక్ట్ చేసిన 'ఎంపరాన్' రాబోతోంది. అయితే మొదటి వారంలో మరో మలయాళ చిత్రం తెలుగువారిని పలకరిస్తోంది. అదే 'ఆఫీసర్... ఆన్ డ్యూటీ'.కుంచాకో బోబన్ హీరోగా నటించిన 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' మూవీలో ప్రియమణి నాయికగా నటించింది. ఫిబ్రవరి 20న ఈ సినిమా కేరళలో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. కుంచాకో ఇందులో పోలీస్ ఆఫీసర్ హరీశ్ శంకర్ గా నటించాడు. ముక్కుసూటిగా వ్యవహరించే హరీ వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ ఉంటాడు. ఓ ఇమిటేషన్ గోల్డ్ రాకెట్ కు సంబంధించిన కేసును ఇన్వెస్టిగేట్ చేస్తుంటే... దానికి సెక్స్ రాకెట్ తోనూ, డ్రాగ్స్ మాఫియాతోనూ సంబంధం ఉందనే విషయం బోధపడుతుంది. సాధారణమైందని భావించిన ఆ క్లిష్టమైన కేసును హరి ఎలా సాల్వ్ చేశాడన్నదే 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' కథ. జీతు అష్రాఫ్ దర్శకుడిగా పరిచయం అయిన ఈ సినిమాను తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మార్చి 7న విడుదల చేస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందించిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది.

# కివీస్‌నూ పడగొట్టి.. అజేయంగా నిలిచి..

- ఆసీస్‌తో నాకౌట్‌కు భారత్ సై
- సెమీసలో ఎవరితో ఎవరు?
- మార్చి 4 భారత్ ఆస్ట్రేలియా
- మార్చి 5 న్యూజిలాండ్ దక్షిణాఫ్రికా



చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా గ్రూప్ దశను అజేయంగా ముగించింది. స్లో పిచ్‌పై న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి భారత్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైనా.. నలుగురితో కూడిన స్పిన్ దళం జట్టుకు ఆసరాగా నిలిచింది. కెరీర్‌లో రెండో వన్డే ఆడిన వరుణ్ చక్రవర్తి మ్యాజిక్ బంతులకు కేన్ విలియమ్సన్ మినహా కివీస్ బ్యాటింగ్ లైనప్ కకావికలమైంది. ఫలితంగా హ్యాట్రిక్ విజయంతో గ్రూప్ 'ఎ' టాపర్‌గా నిలిచిన భారత్.. ఆస్ట్రేలియాతో సెమీస్ పోరుకు సిద్ధమైంది.
దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ వేటలో భారత వన్డే జట్టు అదరగొడుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థుల పనిబడుతున్న రోహిత్ సేన ఆదివారం న్యూజిలాండ్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో గ్రూప్ 'ఎ'లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. ఈనెల 4న జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (79), హార్దిక్ పాండ్యా (45), అక్షర్ పటేల్ (42) రాణించారు. హెన్రీ 5 వికెట్లు తీశాడు. ఛేదనలో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ (81) ఒంటరి పోరాటం చేయగా, శాంట్నర్ (28) చివర్లో ఫర్వాలేదనిపించాడు. పేసర్ హర్షిత్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (5/42) ఐదు వికెట్లతో భేష్ అనిపించాడు. కుల్దీప్ (2/56)కు రెండు వికెట్లు దక్కాయి. వరుణ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.



కేన్ మినహా..: మందకొడిగా మారిన పిచ్‌పై 250 పరుగుల ఛేదన కివీసకు సవాల్‌గా మారింది. కేన్ విలియమ్సన్ మాత్రమే భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. మిగతా బ్యాటర్ల నుంచి అతడికి పెద్దగా సహకారం అందలేదు. నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ రచిన్ (6)ను హార్దిక్ అవుట్ చేశాడు. ఆ తర్వాత కేన్ జాగ్రత్తగా ఆడుతూ ఓపెనర్ యంగ్‌తో రెండో వికెట్‌కు 32, మిచెల్ (17)తో మూడో వికెట్‌కు 44, లాథమ్ (14)తో కలిసి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించాడు. ఈక్రమంలో తను అర్ధసెంచరీ కూడా పూర్తి చేశాడు. అయితే మధ్య ఓవర్లలో స్పిన్నర్లు ఆధిపత్యం చూపారు. దీంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ వచ్చింది. దీనికితోడు 36వ ఓవర్‌లో హిట్టర్ ఫిలిప్స్ (12), బ్రేస్‌వెల్ (2)లను వరుణ్ అవుట్ చేయడంతో కివీస్ 159/6తో ఒత్తిడిలో పడింది. ఇక ఓపిగ్గా క్రీజులో నిలిచిన విలియమ్సన్ వికెట్‌ను అక్షర్ తీయడంతో ప్రత్యర్థి ఆశలు వదులుకుంది. వరుణ్ టెయిలెండర్ల పనిబట్టడంతో మరో 4.3 ఓవర్లుండగానే మ్యాచ్ ముగిసింది.
శ్రేయాస-అక్షర్ జోడీ నిలకడ: టాస్ కోల్పోయిన భారత్ తొలిసారి బ్యాటింగ్‌కు దిగింది. అయితే పవర్‌ప్లేలోనే ఓపెనర్లు గిల్ (2), రోహిత్ (15), విరాట్ (11) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో శ్రేయాస-అక్షర్ జోడీ ఆదుకోగా.. చివర్లో హార్దిక్ వేగం ఓ మాదిరి స్కోరుకు కారణమైంది. ఫామ్‌లో ఉన్న గిల్‌ను మూడో ఓవర్‌లోనే హెన్రీ ఎల్బీ చేశాడు. రోహిత్, విరాట్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేరడంతో భారత్ 30/3 స్కోరుతో ఇబ్బందుల్లో పడింది. కానీ శ్రేయాస్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. తనకు మరో ఎండ్ నుంచి అక్షర్ అద్భుత సహకారం అందించాడు. పిచ్ నెమ్మదిగా మారడంతో వికెట్‌ను చేజారనీయకుండా ఈ జోడీ 8 ఓవర్లపాటు సింగిల్స్‌కే పరిమితమైంది. 17వ ఓవర్‌లో శ్రేయాస్ షార్ట్ పిచ్ బంతులను హ్యాట్రిక్ ఫోర్లుగా మలిచి స్కోరులో కదలిక తెచ్చాడు. ఆ వెంటనే స్పిన్నర్లు కట్టడి చేయడంతో ఆచితూచి ఆడాల్సి వచ్చింది. దీంతో శ్రేయాస్ 75 బంతుల్లో తన కెరీర్‌లో నెమ్మదైన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే రచిన్ బౌలింగ్‌లో అక్షర్ అవుట్ కావడంతో నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే ఓరౌర్కీ షార్ట్ పిచ్ బంతికి శ్రేయాస్ క్యాచ్ అవుటయ్యాడు. రాహుల్ (23), జడేజా (16) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగిన వేళ హార్దిక్ డెత్ ఓవర్లలో వేగం చూపాడు. 49వ ఓవర్‌లో వరుసగా 4,4,6తో 15 రన్స్ సమకూరాయి. ఆఖరి ఓవర్‌లో హార్దిక్, షమి (5)లను అవుట్ చేసిన హెన్రీ ఐదు వికెట్లను పూర్తి చేసుకున్నాడు.

## చిలీ ఓపెన్ విజేత రిత్విక్ జోడీ

డబ్ల్యూపీఎల్‌లో నేడు



న్యూఢిల్లీ: తెలుగు ఆటగాడు రిత్విక్ చౌదరి బొల్లిపల్లి మరోసారి అంతర్జాతీయస్థాయిలో అదరగొట్టాడు. ఈ హైదరాబాద్ కుర్రాడు.. కొలంబియాకు చెందిన నికోలస్ బరింటోసతో కలిసి చిలీ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో డబుల్స్ విజేతగా నిలిచాడు. చిలీలోని శాంటియాగోలో ఆదివారం జరిగిన డబుల్స్ ఫైనల్లో అన్‌సీడెడ్ ద్వయం రిత్విక్/నికోలస్ 6-3, 6-2తో టాప్‌సీడ్, అర్జెంటీనా జంట మాగ్జిమో గొంజాలెజ్/ఆండ్రెస్ మోల్టెనికి షాకిచ్చింది. రిత్విక్‌కు ఇది కెరీర్‌లో రెండో ఏటీపీ టైటిల్ కావడం విశేషం. ఈ ప్రదర్శనతో రిత్విక్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 66వ ర్యాంక్‌కు చేరుకోనున్నాడు.

# కేన్ మామ కళ్లుచెదిరే క్యాచ్..

## వీళ్ల ఫీల్డింగ్ కోచ్‌కో పెద్ద దండం



ప్రస్తుత క్రికెట్‌లో ఫీల్డింగ్‌కు పెట్టింది పేరు న్యూజిలాండ్‌ను చెబుతుంటారు. ఆస్ట్రేలియా, భారత్, ఇంగ్లండ్, సౌతాఫ్రికా లాంటి ఇతర బడా జట్లలోనూ మంచి ఫీల్డర్లు ఉన్నారు. కానీ కివీస్ ఆటగాళ్ల ఫీల్డింగ్ ఎఫర్ట్స్ ముందు ఇతర టాప్ టీమ్స్ దిగదుడుపేనని అంటుంటారు. ఇది మరోమారు ప్రూవ్ అయింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమిండియాతో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఫీల్డింగ్‌లో అదరగొట్టింది. మైదానంలో పాదరసం కంటే వేగంగా కదులుతూ బంతిపై చిరుతల్లా దూకుతూ డామినేషన్ చూపించారు బ్లాక్‌క్యాప్స్. క్యాచులు పట్టడమే గాక గ్రౌండ్ ఫీల్డింగ్‌లోనూ ఆధిపత్యం చూపించారు. ముఖ్యంగా గ్లెన్ ఫిలిప్స్, కేన్ విలియమ్సన్ స్టన్నింగ్ ఎఫర్ట్స్‌తో షాక్‌కు గురిచేశారు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా లాంటి తోపు ఫీల్డర్లను కూడా బిత్తరపోయేలా చేశారు.



## సింగిల్ హ్యాండ్‌తో..

కేన్ మామ ఫీల్డింగ్‌లో దుమ్మురేపాడు. జడేజాను షాక్‌కు గురిచేశాడు. భారత ఇన్నింగ్స్ 46వ ఓవర్‌లో ఆఫ్ సైడ్ జడ్డూ కొట్టిన బంతిని ఎడమ వైపునకు దూకుతూ మరీ లెఫ్టాండ్‌తో క్యాచ్ అందుకున్నాడు విలియమ్సన్. ఇది చూసిన జడేజా సహా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. ఈ క్యాచే కాదు.. టీమిండియా ఇన్నింగ్స్‌లో కివీస్ ఆటగాళ్లు ఇంకొన్ని సూపర్బ్ క్యాచ్‌లు అందుకున్నారు. విరాట్ కోహ్లీ కొట్టిన బంతిని అద్భుతంగా ఒడిసిపట్టాడు గ్లెన్ ఫిలిప్స్. గాల్లో పక్షిలా ఎగురుతూ నమ్మశక్యం కాని రీతిలో డైవ్ చేసి పట్టేశాడు. ఇది చూసి కోహ్లీ సహా గ్యాలరీలో ఉన్న అతడి సతీమణి అనుష్క శర్మ కూడా షాక్‌కు గురైంది. ఇలా ఫీల్డింగ్‌తో భారత్ భారీ స్కోరు చేయకుండా ఎక్కడికక్కడ బ్రేకులు వేసింది న్యూజిలాండ్. ఆ టీమ్ ఫీల్డింగ్ చూసిన నెటిజన్స్.. వీళ్ల ఫీల్డింగ్ కోచ్‌కో దండం అని అంటున్నారు. ఇలా కట్టడి చేస్తే ఇంక బ్యాటర్లు ఆడటం మానుకోవాల్సిందే అని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609